ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 23 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 238 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## గత ప్రభుత్వ అవినీతితో రూ.50వేల కోట్ల బకాయిలు : మంత్రి తుమ్మల



# ఏడాదిలోపే 53 వేల జాబ్స్

**ప్రజా పాలనలో ఇదో రికార్డు**
**దేశంలోనే వినూత్నంగా కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన**
**తెలంగాణ జాబ్ క్యాలెండర్ ఎంతో గ్రేట్**
**ఉద్యోగాల నియమాకాలలో సరికొత్త రికార్డ్**
**గణాంకాలతో వివరాలు వెల్లడించిన సీఎం కార్యాలయం**



**హైదరాబాద్ (అక్షరం న్యూస్):**
ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసినట్టు రేవంత్ ప్రభుత్వం ప్రకటించింది. ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగిందని, తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించిందని తెలిపింది. 10 నెలల్లోనే 53 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని పేర్కొంది. ఈ మేరకు సీఎం ఆఫీసు శుక్రవారం దీనికి సబంధించిన వివరాలను వెల్లడించింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది.
గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీ లేక విసిగి వేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్‌లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలగించిందని తెలిపింది.

## ఫార్మా కంపెనీల భారీ పెట్టుబడులు

**12,490 మందికి ఉపాధి !**



# కోటి దాటిన కులగణన

**హైదరాబాద్ (అక్షరం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే శుక్రవారం మరో కీలక మైలురాయిని అధిగమించింది. రాష్ట్రంలోని కోటి కుటుంబాల గణనను అతి తక్కువ వ్యవధిలో పూర్తి చేసింది. సామాజిక సాధికారత ధ్యేయంగా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర ప్రయత్నం ఇప్పుడు అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. నవంబర్ 6న ప్రారంభమైన ఈ సర్వే ద్వారా 16 రోజుల్లో కోటి కుటుంబాల గణన పూర్తయింది. దేశానికే ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంత తక్కువ సమయంలోనే కోటి కుటుంబాల వివరాలను



## చెరువుల పరిరక్షణ ఆక్రమణల తొలగింపు

# హైడ్రా ధ్యేయం

**ప్రత్యేక విభాగం హైడ్రా!**
**జీహెచ్ఎంసీలో బాగం కాదు**
**27 మునిసిపాల్టీల పరిధిలో విధులు నిర్వహిస్తున్నాం**
**స్పష్టం చేసిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**



**హైదరాబాద్ (అక్షరం న్యూస్):**
చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు హైడ్రా ధ్యేయమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. అంతేకానీ, జీహెచ్ఎంసీలో హైడ్రా భాగం కాదని.. సెపరేట్ వింగ్ అని స్పష్టం చేశారు. తెలంగాణ వెదర్, క్లైమెట్ సర్వీసెస్‌పై శుక్రవారం జరిగిన స్టేక్

# మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారం

**సీఎం రేవంత్‌రెడ్డి**



# రాష్ట్రానికి మత్స్య అవార్డు

**అభినందించిన సీఎం రేవంత్**



# సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనది

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**హైదరాబాద్ (అక్షరం న్యూస్):**
దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. హైదరాబాద్ లోని శిల్పారామంలో ఇవాళ లోక్‌మంథన్ కార్యక్రమాన్ని ద్రౌపది ముర్ము ప్రారంభించారు. అనంతరం రాష్ట్రపతి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. 2018 రాంచీలో జరిగిన లోకమంథన్ లో ప్రత్యక్షంగా పాల్గొన్నానని తెలిపారు.



## జార్ఖండ్ అబ్జర్వర్‌గా డిప్యూటీ సీఎం భట్టి..

మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రేపు వెల్లడి కానున్నాయి. ఈ నేపథ్యంలో జార?ండ్, మహారాష్ట్ర కౌంటింగ్‌కు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులను నియమించింది. మహారాష్ట్రకు ముగ్గురిని, జార?ండ్‌కు ముగ్గురు నేతలను నియమిస్తూ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటనను విడుదల చేశారు. తెలంగాణకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జార?ండ్



## అటవీశాఖ అధికారులతో మంత్రి కొండా సురేఖ సమీక్ష



**హైదరాబాద్ (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని అటవీ, పర్యావరణ శాఖ అధికారులతో మంత్రి కొండా సురేఖ సుదీర్ఘ సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు టైగర్ రిజర్వ్ ల గవర్నింగ్ బాడీస్ విధివిధానాలను వివరించగా%ొ% ఆయా ప్రాంతాల్లో ఎకో టూరిజంను అభివృద్ధి చేయడంపై పలు సూచనలు చేశారు. కాగా, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లోని నాలుగు గ్రామాలను పునారావ కేంద్రాలకు తరలిస్తున్నట్లుగా అటవీ అధికారులు మంత్రి వివరించారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ లోని మైసంపేట్, రాంపూర్ గూడేలను తొలి విడతగా ఖాళీ చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని కల్పిస్తూ.. పునరావాస చర్యలు విజయవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
వన్యప్రాణుల దాడుల ఘటనల్లో మరణించిన వారికి ఇచ్చే నష్టపరిహారాన్ని.. రూ. 10 లక్షల నుండి రూ. 20 లక్షలకు పెంచే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. 'స్టేట్ లెవల్ కమిటి ఫర్ మిటిగేటింగ్ హ్యూమన్ యానిమల్ కాంఫ్లిక్ట్'తో పూర్తిస్థాయి చర్యల తర్వాత పరిహారం

# ఫార్మా కంపెనీల భారీ పెట్టుబడులు

హైదరాబాద్ (అక్షరం న్యూస్):

దేశంలోని ప్రముఖ ఫార్మా కంపెనీలు హైదరాబాద్‌లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తమ కంపెనీల కార్యకలాపాల విస్తరణతోపాటు.. కాలుష్య రహిత గ్రీన్ ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ మేరకు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు సమావేశమయ్యారు.

ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, హెటిరో ల్యాబ్స్ కంపెనీల ప్రతినిధులు, టీఎస్ఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ ఆరు కంపెనీలు కలిసి దాదాపు రూ.5260 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా ఫార్మా రంగంలో 12490 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించనుంది.

ఎంవోయూల ఒప్పందాల ప్రకారం

ఎంఎస్ఎన్ లాబోరేటరీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ నెలకొల్పనుంది.
లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా ఫార్ములేషన్ యూనిట్లు నెలకొల్పుతాయి.
గ్లాండ్ ఫార్మా ఆర్ అండ్ డీ సెంటర్, ఇంజెక్టబుల్స్, డ్రగ్ సబ్ట్సన్స్ మాన్యుఫాక్చర్ యూనిట్లను స్థాపించనుంది.
డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ ఇంజెక్టబుల్, బయో సిమిలర్ల యూనిట్ ఏర్పాటు చేస్తుంది.
హెటిరో ల్యాబ్స్ ఫినిషిడ్ డోస్, ఇంజక్టబుల్ తయారీ పరిశ్రమ నెలకొల్పనుంది.
మరో నాలుగు నెలల్లో ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా స్థలాలను కేటాయించటంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ డైరెక్టర్ సతీష్‌రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఇడి వివి రవికుమార్, గ్లాండ్ ఫార్మా సిఇఒ శ్రీనివాస్, ఎంఎస్ ల్యాబ్స్ సిఎండి ఎంఎస్ఎన్ రెడ్డి, అరబిందో డైరెక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి, హెటిరో గ్రూప్ ఎండి బి.వంశీకృష్ణ పాల్గొన్నారు.

# కోటి దాటిన కులగణన

సేకరించి కొత్త రికార్డు నెలకొల్పింది. మొత్తం 33 జిల్లాల్లో శుక్రవారం నాటికి దాదాపు ఎనిమిది జిల్లాల్లో సర్వే పూర్తయింది.
ములుగు, జనగాం జిల్లాల్లో వందకు వంద శాతం పూర్తి కాగా%‌%. నల్గొండ, మెదక్లో 99.9 శాతం, యాదాద్రి భువనగిరి, జగిత్యాల, గద్వాలలో 99శాతం శాతం సర్వే పూర్తయింది. కామారెడ్డిలో 98.5 శాతం, మంచిర్యాల, అసిఫాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల జిల్లాల్లో 98 శాతం సర్వే జరిగింది. వేరే ప్రాంతాల్లో నివాసముంటున్న వారు, ఇండ్లకు తాళాలున్నవి.. ఇలాంటివి మినహాయిస్తే వీటన్నింటా సర్వే పూర్తయిందని అధికారులు తెలిపారు.

## చెరువుల పరిరక్షణ ఆక్రమణల తొలగింపు

# హైడ్రా ధ్యేయం

హోల్డర్స్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మరో 27 మున్సిపాలిటీల పరిధిలోనూ హైడ్రా పనిచేస్తుందన్నారు. ఐఎండీతో కలిసి హైడ్రా పనిచేస్తుందని ప్రకటించారు. హైడ్రాకు మొదటి కమిషనర్‌గా ఉండటం సంతోషంగా ఉందని రంగనాథ్ అన్నారు. దేశంలోనే మొదటి సారి హైడ్రా లాంటి వ్యవస్థను తెలంగాణలో తీసుకొచ్చామని తెలిపారు.

చెరువులు ఆక్రమణకు గురికాకుండా చూద్దాం..

కేవలం జీహెచ్ఎంసీలో మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న మరో 27 మునిసిపాలిటీల పరిధిలో హైడ్రా పనిచేస్తుందని కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. వాటర్ బాడీస్, గవర్నమెంట్ ల్యాండ్స్, పబ్లిక్ అసెట్స్, లేక్స్ ఆక్రమణలకు గురవుతున్నాయన్నారు. వాటి పరి రక్షణ కోసం హైడ్రా పనిచేస్తుందని తేల్చి చెప్పారు. ఇదే సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన అధికారుల నుంచి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనుమరుగైన చెరువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చెరువులకు ఎల్టీఎల్, బఫర్ జోన్లను అధికారులు నిర్ణయించాలని కోరారు. ఇకపై చెరువులు అన్యాక్రాంతం కాకుండా అందరూ కలసికట్టుగా కృషి చేయాలని కోరారు.

# ఏడాదిలోపే 53 వేల జాబ్స్

పదేళ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది.
గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రద్దయినవి, వాయిదా పడ్డవి, పెండింగ్‌లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించింది.
దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్ ను ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర ప్రక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది.
బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే%‌% కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది.
జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10006 మంది ఉద్యోగాల్లో చేరారు.
రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి.. కొత్త ప్రభుత్వం 8,304 మందికి నియామక పత్రాలను అందించింది.
పేపర్ లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసింది. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది.
షెడ్యూలు ప్రకారం నవంబర్ లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది.
టీజీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఈ ఏడాదిలో 3,393 ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు, రవాణా శాఖ పరిధిలో 96 మంది ఏఎంవీఐలకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందించారు.
గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన గ్రూప్ 4 తుది ఫలితాలను టీజీపీఎస్సీ వెల్లడించింది. మొత్తం 8143 మంది ఎంపికైన అభ్యర్థులకు ప్రజా ప్రభుత్వం తొలి విజయోత్సవాల సందర్భంగా నియామక పత్రాలు అందించనుంది.
పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్ పోస్టుల నియామకాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం అధిగమించింది. ఎంపికైన 16067 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించింది.
మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు అధ్వర్యంలో 7094 మంది స్టాఫ్ నర్స్ ల నియామకాలు విజయవంతంగా పూర్తి చేసింది. వీరిలో 6956 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చింది.
ఇటీవలే 1,284 ల్యాబ్ టెక్నీషియన్, 2,050 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) పోస్టులు, 633 ఫార్మసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టుల భర్తీ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. మొత్తం 5378 పోస్టుల నియామకాలు వివిధ దశల్లో ఉన్నాయని నోట్ లో పేర్కొంది.

# రాష్ట్రానికి మత్స్య అవార్డు

హైదరాబాద్ (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్రం 2024 సంవత్సరానికి గాను ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ అవార్డు దక్కింది. మత్స్య పరిశ్రమల అభివృద్ధి, చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు గుర్తింపుగా ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి ఈ అవార్డును అందజేశారు.

కేంద్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా తెలంగాణ అధికారులు జాతీయ అవార్డును అందుకున్నారు.

కాగా, సచివాలయంలో మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, డైరెక్టర్ ప్రియాంక ఆల సీఎంకు అవార్డును అందజేశారు. తెలంగాణ మత్స్య శాఖ దేశంలోనే అగ్రగామిగా నిలవడంపై ఈ సందర్భంగా సీఎం వారిని అభినందించారు.

# మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారం

హైదరాబాద్ (అక్షరం న్యూస్):
సామాన్యులకు, చిన్న సంస్థలకు కూడా ఆర్బిట్రేషన్ %-% మీడియేషన్ సేవలు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ప్రారంభమైన కామన్వెల్త్ ఆర్బిట్రేషన్ మీడియేషన్ సదస్సు 2024 లో పాల్గొని ప్రసంగించారు. మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు "ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్" చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి అభినందించారు.
పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించేందుకు, కేసులను త్వరగా, సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరమని అన్నారు. ప్రజాస్వామ్యానికి న్యాయవ్యవస్థ మూలస్తంభమని, అయితే పెండింగ్‌లో ఉన్న కేసులు పెద్దఎత్తున న్యాయవ్యవస్థకు సవాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.

చర్చలు, సంప్రదింపులు, మధ్యవర్తిత్వం వల్ల వివాదాలు అతి త్వరగా పరిష్కారమయ్యే అవకాశం ఉందని%‌% అందుకోసం కృషి చేస్తున్న ఐఏఎంసీ సేవలు ప్రపంచ పెట్టుబడిదారులు, బడా పారిశ్రామికవేత్తలకే పరిమితం కాకుండా సామాన్యులకు కూడా అందుబాటులోకి రావాలని ముఖ్యమంత్రి కోరారు.
లండన్, సింగపూర్ తర్వాత హైదరాబాద్ నగరం మధ్యవర్తిత్వ పటంలో నిలవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి కొత్త ప్రణాళికలతో హైదరాబాద్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతున్నదని%‌% సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, బయో టెక్నాలజీ పరిశ్రమలకు పవర్ హబ్‌గా హైదరాబాద్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని చెప్పారు.

ఈ సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ తో పాటు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, శ్రీలంక సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏహెచ్ఎండీ నవాజ్, కామన్వెల్త్ లాయర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ డాక్టర్ పీటర్ డి.మేనార్డ్ కేసీ గార్లతో పాటు న్యాయ రంగానికి చెందిన అనేకమంది ప్రముఖులు సదస్సుకు హాజరయ్యారు.

# అటవీశాఖ అధికారులతో మంత్రి కొండా సురేఖ సమీక్ష

పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లు తెలంగాణ రాష్ట్రానికి ఎంతో ప్రత్యేకతను చేకూర్చాయని అభిప్రాయపడ్డారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని మన్ననూర్, మద్దిమడుగు, సోమశిల %-% దోమలపెంట ఎకో టూరిజం సర్క్యూట్లలో.. ప్రస్తుతం పర్యాటక సేవలు అందిస్తున్నట్లు మంత్రి సురేఖకు వివరించారు.

సోమశిల, అమరగిరి ఎకో టూరిజం సర్క్యూట్, దోమలపెంట- శ్రీశైలం ఎకో టూరిజం సర్క్యూట్‌లను రాబోయే రోజుల్లో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఇక, పెరుగుతున్న పులుల ఆహార లభ్యతకు అనుగుణంగా.. జింకల సంఖ్యను పెంచే దిశగా అటవీశాఖ చేపడుతున్న చర్యలపై మంత్రి సురేఖ హర్షం వ్యక్తం చేశారు.

# గత ప్రభుత్వ అవినీతితో రూ.50వేల కోట్ల బకాయిలు : మంత్రి తుమ్మల

**సివిల్ సప్లై శాఖలో కొనసాగుతున్న కష్టాలు**
**ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయి**
**రాహుల్, కాంగ్రెస్ పార్టీలు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం**
**విపక్షాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయి**
**ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలని పరిశీలించిన మంత్రి తుమ్మల**

గత ప్రభుత్వ అసమర్ధత, అవినీతి వల్ల రూ.50వేల కోట్లు సివిల్ సప్లై శాఖ బకాయి పడిందన్నారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగానే కొనసాగుతుందని తెలిపారు. నల్లగొండ జిల్లా కొత్తపల్లి మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యానికి తక్షణమే చెల్లింపులు జరగడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులను మంత్రులు ప్రశంసించారు. అనంతరం జిల్లా కేంద్రంలో దిశ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి, నల్లగొండ, యాదాద్రి ఎంపీలు, ఎంఎల్ఎలు, అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ%‌% అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా పని చెయ్యాలన్నారు. సన్నాల సాగుపై గత ప్రభుత్వానికి నిర్దిష్ట లక్ష్యం లేదని తెలిపారు. అన్నిరంగాల్లో గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగ్గా పనిచేస్తుందన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామన్నారు. అధికారం కోల్పోయి కొంతమంది.. అధికారం కోసం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అన్ని అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంటుందని తెలిపారు.

## జార్ఖండ్ అబ్జర్వర్‌గా డిప్యూటీ సీఎం భట్టి..

అబ్జర్వర్‌గా చోటు లభించింది. అలాగే జార?ండ్‌కు తారిఖ్ అన్వర్, కృష్ణ అల్లవూరును కూడా నియమించారు. మహారాష్ట్రకు అబ్జర్వర్లుగా సీనియర్ నేతలు అశోక్ గెహ్లాట్, భూపేష్ భఘేల్, జీ పరమేశ్వరను ఏఐసీసీ నియమించింది.

# సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనది

ఆ తర్వాత ఇవాళ మరోసారి లోకమంథన్ లో పాల్గొనే అవకాశం కలిగిందన్నారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం.. పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని తేడా లేకుండా మనమంతా భారతవాసులం అనే విషయాన్ని మరవొద్దన్నారు.

లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు.

- %ూాంజవతీఅంవఎవత్ -

%భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు.

కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్ మారిందన్నారు. దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్ గా మార్చామన్నారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు.

కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ఐకమత్యం, సమరసతే మన సభ్యత.. మన భవిష్యత్తు అన్నారు. ఈ దిశగా మనమంతా కలిసి పనిచేద్దామన్నారు. లోక్ మంథన్ కార్యక్రమం అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరిగి ఢిల్లీకి ప్రయాణం అయ్యారు. నేటితో తెలంగాణాలో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన ముగిసింది.



# వచ్చేస్తోంది.. వాయుగండం! బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

ఆంధ్రప్రదేశ్ రైతులకు వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో శనివారం ఏర్పడే అల్పపీడనం క్రమంగా తుపానుగా మారే ప్రమాదం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలకు వానగండం పొంచి ఉంది. పంటలు చేతికొచ్చే సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం హెచ్చరించింది. దక్షిణ అండమాన్ సమీపంలో గురువారం ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. ఆ తర్వాత రెండ్రోజుల్లో అది వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

7న ఏపీ, తమిళనాడు తీరం దాటే చాన్స్
అల్పపీడన ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అల్పపీడనం క్రమంగా తుపానుగా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. 23వ తేదీన ఏర్పడే అల్పపీడనం తుపానుగా రూపాంతరం చెందిన తర్వాత వచ్చే వారం 27వ తేదీ నాటికి తమిళనాడు, ఏపీలో తీరం దాటుతుందని ఐఎండీ అంచనా వేస్తోంది. అల్పపీడనం నేపథ్యంలో కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, వరికోతలు, వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.
విపత్తుల నిర్వహణ శాఖ అలర్ట్..
హిందూ మహాసముద్రం, దక్షిణ అండమాన్ సముద్రంపై ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో నవంబర్ 23వ తేదీన ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా పయనించి, తదుపరి రెండు రోజుల్లో దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య భాగాలపై వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో మంగళ, బుధవారాల్లో (నవంబర్ 26,27తేదీలలో) కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు, రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని హెచ్చరించింది.

కలెక్టర్లకు ముందస్తు ఆదేశాలు..
తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. అన్ని జిల్లాల కలెక్టర్లు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా సూచించారు. ఖరీఫ్ పంట కోతల సమయం కావడంతో ధాన్యం తడిచిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. భారీ వర్షాలకు నాలుగైదు రోజులు సమయం ఉండటంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా..!

### -నరక కూపములా మారిన ప్రభుత్వ గురుకుల పాఠశాలలు హాస్టల్లు
### -కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకు పడ్డా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ నవంబర్ 22 (అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నదని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా రవి గౌడ్ సిరిసిల్ల తెలంగాణ భవన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గురుకులాలను నరక కూపంలా

ప్రభుత్వ పాఠశాలలు ప్రాణాలు తీసే విషవలయములా మార్చారని ఆరోపించారు. గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యం పాలై ఓ విద్యార్థిని 20 రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్ పై కొట్టుమిట్టాడుతున్నదని అన్నారు. కొన్ని హాస్టల్ లో పాముకాటుకు గురైన విద్యార్థిలు ఆసుపత్రిలో చేరుతున్నారని,

నారాయణ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో 50 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారని

రాష్ట్రంలోని గురుకులల్లో, ప్రభుత్వ పాఠశాలలో అసలు ఏం జరుగుతున్నదని ప్రశ్నించారు. విద్యార్థులు పాఠాలు నేర్చుకోవడం కాదు ప్రాణాలతో బయటపడితే చాలు అనే పరిస్థితిని తీసుకొచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే విద్యాశాఖ గురుకుల శాఖ అంటిపెట్టుకొని ఉన్న విద్యార్థులు వారి సమస్యలు కనిపించడం లేదని 11 నెలల కాలంలో 36 మంది విద్యార్థులు చనిపోతే 600కు పైగా ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు ప్రక్షాళన చేసింది ఏమి లేదని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందుకేనా మీరు విజయోత్సవలు జరుపుతున్నది.?




మీ నిర్లక్ష్య పూరిత వైఖరికి ఇంకెంతమంది విద్యార్థులు బలి కావాలి..? ఇప్పటికైనా అధికారులతో రివ్యూ జరిపించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వెంటనే ఆస్పత్రి పాలైన నారాయణపేట విద్యార్థులను హైదరాబాదుకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు కొడం వెంకటేష్, ఒగ్గు అరవింద్, అనిల్ గౌడ్, మూడ సాయి, కోడి రోహిత్, శ్యామల శ్రీకాంత్, వెలుమల శ్రీనివాస్, కొండి నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెదిరలో వరి కొనుగోళ్ల కేంద్రాన్ని సందర్శించిన వెన్న రాజమల్లయ్య

### -సందర్శించిన కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎస్సీ సెల్
### -సీనియర్ వైస్ చైర్మన్ వెన్న రాజ మల్లయ్య



**చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 22( అక్షరం న్యూస్ )**

చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు మండలం లోని వెదిర లో వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎస్సీ సెల్ సీనియర్ వైస్ చైర్మన్, వేములవాడ దేవస్థానం మాజీ డైరెక్టర్ వెన్న రాజ మల్లయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రం లో కొనుగోళ్లు ఎలా జరుగుతున్నవి, ఇతర వివరాలను గూర్చి రైతులని అడిగి తెలుసుకున్నారు.

## నేడే సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమం

### -రామడుగు మండలం వెంకట్రావ్ పల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి -ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమం





**చొప్పదండి కరీంనగర్ నవంబర్ 22 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు మండలం వెంకట్రావ్ పల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమం 23 వ తేదీ బుధవారం రోజున ప్రతిష్టాపన, శాంతి కళ్యాణం జరుపబడునని, కావున ప్రతి ఒక్కరూ రావలసిందిగా వారికి పేరు పేరునా నా యొక్క స్వాగతం తెలుపుచున్నానని వెంకట్రావ్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ జువ్వాజీ శేఖర్ తెలిపారు.

## మృతుల కుటుంబన్ని పరమశించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు. డా. కాళీ ప్రసాద్

వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /గొర్రె కుంట /అక్షరం న్యూస్ పరకాల నియోజకవర్గం 15వ డివిజన్ గొర్రె కుంట, గ్రామానికి చెందిన కందుల అయిలమ్మ, మొగిలిచర్ల గ్రామానికి చెందిన గణిపాక స్వామి ఇటీవల మరణించడం జరిగింది. వారి కుటుంభ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం చేసిన. పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేష్, ప్రభాకర్, నాగరాజు, మహేష్, రాములు, రవి వర్మ, రఘుపతి, బిల్లా సదానందం, వీరస్వామి, రవి, కార్యకర్తలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ఆటల పోటీల ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ జిల్లా /జె ఎన్ ఎస్ గ్రౌండ్ /అక్షరం న్యూస్ :**

జవహల్ లాల్ నెహ్రు స్టేడియంలో లో మహిళా,శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ప్రారంభ వేడుకలు పురస్కరించుకొని జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ,నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చేర్మెన్ డా.అనితా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ శ్రీ,ఈవి శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ,మోసెస్ ఆనంద్ కుమార్ పాలుగున్నారు.అనంతరం ఎంపీ కడియం కావ్య ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అటల పోటీలను జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం పశ్చిమ ఎమ్మెల్యే మాట్లాడుతూ. మానసిక ఉలసానికి ఆటలు చాలా ముఖ్యము అన్నాడు. మానసికంగా ధృఢంగ ఎదగడానికి పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి ఆటలు ఎంతో అవసరం అన్నాడు.దివ్యాంగుల పిల్లలకు ఇలాంటి క్రిడలాలను ప్రొచ్చాహిచడం వాళ్ళ పిల్లలు వాళ్ళు లోపాలను మరిచిపోయా ఆరోగ్యంగా ఉంటారన్నాడు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ సందర్శన

### -పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్‌తో కలిసి సందర్శించిన ఎస్సై జీ. అనూష



**చొప్పదండి /కరీంనగర్, నవంబర్ 22 (అక్షరం న్యూస్ )**

పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ డిటి ఉషా తో చొప్పదండి మార్కెట్ యార్డ్ ను చొప్పదండి ఎస్సై జీ. అనూష సందర్శించారు.ఇందులో భాగంగా మార్కెట్ యార్డ్ లో కొనుగోళ్లు ఎలా జరుగుతున్నవి, రైతుల సమస్యలు, ఇతర వివరాలను వారు తెలుసుకొన్నారు.

## జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో క్యాంప్ ఫైర్.

### పాల్గొన్న ఐటీడీఏ పీఓ రాహుల్, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అన్నపురెడ్డిపల్లి 22 నవంబర్/ అక్షరం న్యూస్:**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన క్యాంప్ ఫైర్ లో ఐటీడీఏ పీఓ రాహుల్, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనను మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం, గతం కన్నా మెరుగైన ప్రాజెక్టులు ఇక్కడకు విద్యార్థులు తీసుకువచ్చారని వీటి నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని, శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారానే మనం అభివృద్ధి చెందగలమన్నారు.



## పివిఆర్ గార్డెన్‌లో పటోళ్ల వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 22 / అక్షరం న్యూస్**

పట్టణంలోని పివిఆర్ గార్డెన్స్ లో మాజి సిడిసి చైర్మన్ ఉమాకంత్ పాటిల్ గారి అన్న మల్లికార్జున్ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

మాజి మార్కెట్ చైర్మన్ లు గుండప్పా ,రామకృష్ణ రెడ్డి మాజి ఆత్మ చైర్మన్ లు విజయ్ కుమార్ ,పెంట రెడ్డి ,బి ఆర్ ఎస్ పార్టీ మండల అద్యక్షులు, మాజి అద్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు......

## న్యాల్ కల్ మండల ఫీల్డ్ అసిస్టెంట్స్ "అధ్యక్షుడిగా బసంత్ పూర్ అబ్బాస్ అలీ"



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 22 / అక్షరం న్యూస్**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం న్యాల్ కల్ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారులు హాజరై కొత్త కోరం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్ కే ఎల్ మండల ఎఫ్ ఏ' ఎస్ యూనియన్, నాయకుల పర్యవేక్షణలో సంఘం మండల అధ్యక్షుడిగా బసంతపూర్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసస్టెంట్ "అబ్బాస్ అలి" ని ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవటం జరిగింది. యునియన్ వాళ్ళు %ఽ% ఎంపీడీవో రాజశేఖర్ ఏపీవో, రంగారావు స్టాఫ్ అందరూ కలిసి ఘనంగా అబ్బాస్ అలీ ని సన్మానించడం జరిగింది.

## ది మూన్ డ్రైవ్ ఇన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టిజిఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 22 / అక్షరం న్యూస్**

జహీరాబాద్ బైపాస్ లో ది మూన్ డ్రైవ్ ఇన్ రెస్టారెంట్ ను సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ డాక్టర్ ఉజ్వల్ రెడ్డి గార్లు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకల్ సుభాష్ మాజీ ఎంపీటీసీ వహీద్ మాజీ కౌన్సిలర్లు మోతీరాం రాములు నేత కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ కుతుబుద్దిన్ ఎక్స్ కాప్షన్ మెంబర్ జలీల్ మొహమ్మద్ సమీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు పి నర్సింలు బిజీ సందీప్ బాల్రెడ్డి తదితరులు ఉన్నారు.

## పిల్లలకు పోషకాహారం ఎంతో ప్రాముఖ్యము

### -వెదురుగట్ట లో జరిగిన శుక్రవారం సభ కార్యక్రమం




**చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 22 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం లోని వెదురుగట్ట అంగన్వాడీ కేంద్రం లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పోషకాహర ప్రాముఖ్యత,పోషకాహర లోపం తో వున్న పిల్లల గురించి, కిషోర బాలికల రక్త హీనత గురించి,ఆరోగ్య మహిళా ప్రోగ్రాం,మొబైల్ వాడకం,గుడ్ టచ్,బ్యాడ్ టచ్, ప్రి స్కూల్ విద్య,చైల్డ్ హెల్ప్ లైన్,మహిళా హెల్ప్ లైన్,వృద్ధుల హెల్ప్ లైన్ గురించి అవగాహన కలిపించారు.ఈ కార్యక్రమానికి సిడిపిఓ కస్తూరి,సూపర్వైజర్స్ శశి కుమారి,రమాదేవి,మహిళా సాధికారిక జెండర్ స్పెషలిస్ట్ శైలజ,ఏఎన్.ఎమ్ లక్ష్మి,అంగన్వాడీ టీచర్స్ రమ,లక్ష్మి నర్సమ్మ,రామాలక్ష్మి,ఆశ తల్లులు హాజరయ్యారు

## కేతకిలో బిజెపి ఎంపీ రఘునందన్ ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం /నవంబర్ 22 / అక్షరం న్యూస్**



అష్ట తీర్థాల సంగమం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో విశేష కార్తీక శుక్రవారం సందర్భంగా భాజపా మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు అధికారులు రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆలయ అధికారులు, అర్చకులు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో జ్యోతిర్లింగాలకు అభిషేకం నిర్వహించారు. డిసెంబర్ 15న దత్త జయంతికి సంబంధించిన గోడపత్రికను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. వారికి ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట జిల్లా భాజపా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు బంటు విశ్వనాథ్ స్థానిక నాయకులు ఉన్నారు.

# అద్వానపు హాస్టల్స్ అడుగు అడుగున అవస్థలు..

**ముగ్గురు మంత్రులు ఉన్న సంక్షేమం సున్న**
**ముగ్గురు డిడిలు వ్యవస్థ అక్రమ లోపాల పుట్ట...**
**సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని**
**కోరుతూఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట**
**నిరసన నిద్ర భగ్నం ఉద్రిక్తత....**






**ఖమ్మం /తల్లాడ నవంబర్ 22( అక్షరంన్యూస్)**

ఖమ్మం : జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన.. నిద్ర భగ్నం ఉద్రిక్తత అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటిక్యాల రామకృష్ణ మాట్లాడుతూ వసతి గృహాల్లో అడుగడుగునా విద్యార్థులను అసౌకర్యాలు వెంటాడుతూ నరక కుపాన్ని తలపిస్తున్నాయని ఆయన అన్నారు.సంక్షేమ వసతి గృహాల నిర్వహణ గాడి తప్పుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఆయన విమర్శించారు. ఏ హాస్టల్ కి వెళ్లిన అరకోర సౌకర్యాలతో విద్యార్థులు కాలం వెల్లదీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న హాస్టల్ విద్యార్థుల సంక్షేమం మాత్రం సున్నాగా మిగిలిపోతుందని ఆయన అన్నారు. హాస్టల్లో నిర్వహణ పట్టించుకోవాల్సిన సంబంధిత డీడీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని దీంతో విద్యార్థుల సమస్యలు పట్టించుకునే నాధుడే లేదని ఆయన పేర్కొన్నారు.డీ డీలు జిల్లా స్థాయి ఉన్నతాధికారులును సైతం తప్పుదోవ పట్టిస్తూన్నారని, దీనివలన సంక్షేమం సంక్షోభంలో కురుకు పోయిందని అయన అన్నారు. చలికాలం సమీపించి 15 రోజులు కావస్తున్నా, విద్యార్థులకు తగిన దుప్పట్లు, దోమతెరలు అందజేయలేదని, వారు చలిలో వణుకుతూ కాలం వెల్లదీస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అనేక హాస్టల్లో కిటికీలు తలుపులు లేవని , విద్యార్థులు తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని తమ చదువులు కొనసాగిస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సంక్షేమ హాస్టల్ లో కనీస సౌకర్యాలు కల్పించి, వార్డెన్ లో స్థానిక హాస్టల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, హాస్టళ్లపై డిడిల పర్యవేక్షణ నిరంతరం ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు పెంచిన మెస్, కాస్మోటిక్ చార్జీలను తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు. చలికాలం సమీపించిన నేపథ్యంలో తక్షణమే విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కరించని ఎడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో. జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ నాగుల మేర. మధు.శివ నాయక్ మనోజ్ జిల్లా నాయకులు. హరికృష్ణ ప్రతాప్ బాలాజీ సుభాష్ సునీల్ రోహిత్ మహేష్ ధోని మహేష్ రాజు పవన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పు నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..**

**జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం /తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)**

వాతావరణ పరిస్థితిలో వస్తున్న మార్పు నేపథ్యంలో హాస్టల్ లలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు అందించారా, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, త్రాగునీరు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతం, డార్మెంటరీ తనిఖీ చేశారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ పరిసరాలు, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాజా సరుకులు, కూరగాయలతో భోజనం అందించాలని, నిల్వ చేసిన భోజనం పదార్థాలు విద్యార్థులకు ఇవ్వవద్దని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే అవసరమైన చికిత్స అందజేయాలని, జింకల తండా వద్ద నూతనంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం అత్యవసర వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని, పిల్లలకు వాటర్ హీటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జూనియర్ లెక్చరర్లు జావేద్ పాషా, ఇందిర, మహేష్, సిబ్బంది హసన్, పర్వేజ్ పాష, తదితరులు వున్నారు.

# గ్రామ పంచాయతీ విధులు పక్కాగా జరిగేలా చూడాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**
**నిబంధనల ప్రకారం నూతన భవన నిర్మాణాల అనుమతులు జారీ..**
**పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి..**
**100 శాతం లక్ష్యాల మేరకు పన్ను వసూలు పూర్తి చేయాలి..**
**గ్రామ పంచాయతీల పని తీరుపై సమీక్షించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్..**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ -22 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీల విధులు పక్కాగా జరిగేలా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామ పంచాయతీల పనితీరుపై అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి జిల్లాలోని గ్రామ పంచాయతిల పరిధిలో నూతన భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలని, లే ఔట్ అనుమతుల జారీ వివరాలు పక్కగా నమోదు చేయాలని సూచించారు.గ్రామ పంచాయతీలలో నిర్దేశిత లక్ష్యం మేరకు 100 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో వ్యాపారస్థుల ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ జరిగేలా చూడాలని, గ్రామ పంచాయతీలలో ఉండే సెల్ టవర్ల నుంచి ఫీజు సకాలంలో వసూలు చేయాలని, నూతన సెల్ టవర్ ఏర్పాటు ప్రతిపాదనలు సకాలంలో డిస్పోస్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్య తీసుకోవాలని, మల్టీ పర్పస్ వర్కర్లకు వేతనాలు, సీసీ చార్జీలు, ట్రాక్టర్ లోన్ రీ పేమెంట్ అమౌంటు సకాలంలో చెల్లించాలని అన్నారు. ఉపాధి హామీ క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులను గ్రామసభల ద్వారా ఆమోదింపజేసుకొని వెంటనే గ్రౌండ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడిఓలు, ఎం.పి.ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు

- ప్రేయర్ సమయానికి ఇద్దరు ముగ్గురు టీచర్లతో మామ
- విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రుల ఆందోళన



**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 22 / అక్షరం న్యూస్**

జహీరాబాద్ ఝరాసంగం మండల్ పరిధిలోని కుప్పానగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు, శుక్రవారం ఉదయం ప్రేయర్ సమయానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కేవలం ముగ్గురు ఉపాధ్యాయులే పాల్గొన్నారు. ప్రైమరీ పాఠశాలలో ప్రేయర్ సమయానికి కేవలం ఇద్దరూ ఉపాధ్యాయులే పాల్గొనడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . వారి సొంత పనులు పూర్తి చేసుకున్నకే ప్రభుత్వ పాఠశాలకు టైం ఇస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు నాశనం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభకు విరివిగా విరాళాలు ఇవ్వండి...ఎస్.మహిపాల్

**రాష్ట్ర మహాసభలకు ఇంటింటికి సిపిఎం విరాళాల సేకరణ**




**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 22 / అక్షరం న్యూస్**

ప్రజా పోరాటాల సారధి సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలు జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్న సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు జహీరాబాద్ పట్టణంలో ఇంటింటికి సిపిఎం పేరుతో విరాళాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యుడు ఎస్.మహిపాల్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం ఈ మూడు సంవత్సరాలలో నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించేందుకు జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లాలో మొదటిసారిగా జరుగుతున్నాయని, ఈ మహాసభల బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజన్ హాజరవుతున్నారని, రాష్ట్ర నలుమూలల నుండి ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు కార్మికులు అన్ని తరగతుల ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. మహాసభల జయప్రదనికి ప్రజానీకం విరివిగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సలీమొద్దిన్ , ముత్తబీర్, దుర్గాప్రసాద్, నరేష్ మల్లేశ్, మహేశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్బంగా క్రిడ పోటీలు



**హన్మకొండ జిల్లా /జె.ఎన్.ఎస్ గ్రౌండ్ /అక్షరం న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల సందర్భంగా హన్మకొండ, వరంగల్ జిల్లాల స్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీల లో శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల విద్యార్థులు 100మీ. రన్నింగ్, క్యారమ్స్, షాట్ పుట్ అటల పోటీలు జరిగినాయి. ఈ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులు యెక్క పేర్లు.వరంగల్ జిల్లా లో షాట్ పుట్ జూనియర్స్ ప్రధమ బహుమతి పి. నితీశ్, ద్వితీయ బహుమతి యస్. వేంకటేష్, జూనియర్ విభాగం లో డి. బన్నీ, బాలికల విభాగం లో ప్రధమ విజేత జె. అక్షయ ద్వితీయ విజేత డి. స్రవంతి ,తృతీయ విజేత జె. అక్షితలు విజయం సాధించారు.సీనియర్స్ రన్నింగ్ లో ద్వితీయ బహుమతి యం. డి. యాకుబ్ పాషా, తృతీయ పి. నితీశ్ జూనియర్ రన్నింగ్ విభాగం లో ప్రధమ స్థానం జె. అక్షిత, ద్వితీయ డి. స్రవంతి, తృతీయ జి.అక్షయ విజయం సాదించారు.క్యారమ్ సింగిల్స్ ప్రధమ స్థానం డి. స్రవంతి, రొండో స్థానం జి. అక్షయ, మూడవ స్థానం ఎమ్. వర్షిణి, డబుల్స్ లో మూడవ స్థానం లో యం డి. యాకుబ్ పాషా, డి. శ్రీనివాస్ విజయం సాధించారు.హన్మకొండ జిల్లా లో షాట్ పుట్ జూనియర్స్ విభాగం జె. అరవింద్ ప్రధమ స్థానం , యం. రేవంత్ రొండో స్థానం , బాలికల విభాగం లో యం.డి. సన ప్రధమ స్థానం , పి. రాజేశ్వరి రొండో స్థానం, యం.డి. ఆఫ్రిన్ మూడో స్థానం లో విజయం సాధించారు..రన్నింగ్ లో జె. అరవింద్ రొండో స్థానం,బాలికల విభాగం లో యం. కీర్తన రొండో స్థానం , కల్పన మూడో స్థానం లో గెలుపొందారు..క్యారమ్స్ డబుల్స్ కె. స్రవంతి, ఎ. హారిక ప్రధమ బహుమతి , యం. కీర్తన, యండి. ఆఫ్రిన్ రొండవ బహుమతులు గెలుచుకున్నారని శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ జె.లక్ష్మి నర్సమ్మ తెలిపారు.

## జహీరాబాద్ నిరుపేద మహిళలకు కంటి ఆపరేషన్ చేయించిన ఉజ్వల రెడ్డి



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 22 / అక్షరం న్యూస్**

జహీరాబాద్ పట్టణంలోని గడి కు చెందిన తహరా బేగం అనే మహిళ గత కొంతకాలంగా కంటి సమస్యతో బాధపడుతుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల రెడ్డి రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి దృష్టికి శుక్రవారం ఈ విషయం తీసుకెళ్లగా వారి సహాయంతో మహిళకు హైదరాబాద్ లోని ఓ హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయించారు దీంతో వారి కుటుంబ సభ్యులు సహాయం అందించిన వారికి పూలమాలలతో శాలువతో సన్మానించారు.

## జహీరాబాద్ నాగదేవత మందిరంలో ఎంపీ ప్రత్యేక పూజలు



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 22 / అక్షరం న్యూస్**

జహీరాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన అష్టోత్తర సహస్ర నాగదేవత సహిష మానస దేవి ఆలయంలో మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బర్దిపూర్ పీఠాధిపతి అవదుత గిరి మహారాజ్ ఆధ్వర్యంలో ఎంపీ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేన్ దేశ్ పాండే తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుక లో పాల్గొన్న టి జి ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 22 / అక్షరం న్యూస్**



హైదరాబాద్ శంషాబాద్ రోడ్ లో మఫైర్ కన్వెన్షన్ హాల్లో నారాయణఖేడ్ ఎక్స్ జెడ్ పిక్ ఆఫ్షన్ రషీద్ గారి తమ్ముని కుమారుని వివాహ వేడుక లో పాల్గొని నూతన వరుణ్ కి శుభాకాంక్షలు తెలిపిన పార్లమెంట్ సభ్యులు ఎంపీ సురేష్ శక్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి టి జి ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితో పాటు కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ కుత్బుద్దిన్ మహమ్మద్ తాజుద్దీన్ మాజీ ఎంపీటీసీ వహీద్ బాసిత్ బిజీ సందీప్ తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన ప్రచార రథాలు ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/నవంబర్ 22/అక్షరం న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం విజయవంతంగా ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు రెండు ప్రచార రథాలను అందుబాటులోకి తెచ్చారు. శుక్రవారం వాటిని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సుజాతనగర్ మండల పరిధిలో తహసిల్దార్ శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక మండలి కళాజాత బృందాలు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఆట పాటలతో ప్రదర్శనలు ఇస్తూ ప్రజలకు వివరిస్తున్నారు.

# నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ నవంబర్ 22 (అక్షరం న్యూస్)**
తాడ్వాయి మండలం లోని ఆసియా ఖండంలో అతిపెద్ద ఆదివాసి గిరిజన కుంభమేళా మహా జాతర శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలు వెలసిన మేడారం జాతర ఈ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అరెం లచ్చు పటేల్ వారి స్వగృహం తాడ్వాయి మండలం కొండపర్తిలో నూతన గృహప్రవేశం మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి పులుస%శీ% పుష్పలత శ్రీనివాస్ కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ బానోత్ విజయ రూప్సింగ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆలూరి రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించిన

# న్యాయమూర్తి జి.భానుమతి



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/నవంబర్ 22/అక్షరం న్యూస్ :**
స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి విచారణ ఖైదీల సమస్యలను, వారికి కల్పిస్తున్న మౌలిక వసతులు, ఆహారం, ఆరోగ్యం తదితర అంశాలను, మహిళా ఖైదీల సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. ముద్దాయిలు శిక్ష అనంతరం జైలు నుండి బయటికి వెళ్లిన తర్వాత సత్ప్రవర్తన కలిగి ఉండి ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని అన్నారు. ఖైదీలు ఏదైనా కేసులలో బెయిల్ కోసం దరఖాస్తును ఇచ్చేటప్పుడు వారి ఆర్థిక పరిస్థితులను, కేసు తీవ్రతను బట్టి ఉచిత న్యాయ న్యాయ సహాయంను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, స్పెషల్ సబ్ జైల్ సూపర్డెంట్ ఉపేందర్, న్యాయవాది మెందు రాజమల్లు, భద్రాచలం జైలు విస్టింగ్ లాయర్స్ బాసం శారద, జైలు క్లినిక్ మెంబర్స్ అడ్వకేట్స్ బండారు రమేష్, సంధ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఉత్తర్వుల ప్రకారం శుక్రవారం ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాయ్స్ గోదావరిఖని లో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ... ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి అదేవిదంగా కొత్తగా పెళ్లి కార్డ్స్ %ూాఖ% ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఇన్స్పెక్టర్ గారు తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్ , సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల https://www.cybercrime.gov.inకి గాని టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలని సీఐ తెలిపారు.
ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి...ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి....

## 200 రోజుల పని విధానాన్ని అమలు చేయాలి కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల నాయకులు

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ నవంబర్.22/ అక్షరం న్యూస్:**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వామపక్ష రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు రైతు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ ల వలన కనీస వేతనం ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం హక్కులు వంటి హామీలను రద్దు కాబోతున్నాయని, ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుండి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్లతో వ్యవసాయ పరిశోధనల కోసం అనేక ఒప్పందాలు కుదుర్చుకుందినీ, ప్రభుత్వ రంగంలో ఎఫ్సీఐ సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ మార్కెట్ యార్డులను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర పాలకులు నాలుగు లేబర్ కోడ్ లాగా మార్చి అమలు చేయటానికి పూనుకుందన్నారు. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కిందని చెప్పారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెంచి దోపిడీకి హద్దు పద్దు లేకుండా బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ లేబర్ కోడ్ లతో బానిసత్వంలోకి నెట్టబడ్డారని చెప్పారు. ఆహారము, ఆరోగ్యము, విద్య, ఉపాధి వంటి ప్రధాన హక్కులను కేంద్ర ప్రభుత్వం తమ జాబితా నుంచే తొలగించిందని అన్నారు. 13 నెలలపాటు నిరంతరంగా సాగిన రైతాంగ ఉద్యమం ప్రభావం వల్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవడం జరిగిందన్నారు. ఈనెల 26న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. లిఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ముత్యాల విశ్వనాథం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, ఇఫ్టు జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, ప్రజాసంఘాల నాయకులు అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీ పద్మజ, కొండబోయిన వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, మద్దుల వీరమోహనరావు, ఎస్.ఏ రెహమాన్, వేములపల్లి శేఖర్, భూక్యా విజయ్, కొంగర అప్పారావు,ఎస్.కె. ఖాజా, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.?

# కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు

## ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -రోగుల ఫైల్ (కే షీట్)లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -22 అక్షరం న్యూస్**
కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నూతనంగా తయారు చేసిన పేషంట్స్ ఫైల్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మాతా శిశు ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ ల రిపోర్ట్స్, డిశ్చార్జ్ సమ్మరీ భద్రపర్చేందుకు నూతనంగా ఫైల్ లను తయారు చేయడం జరిగిందని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా మన ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గత 4 నెలల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలు , డెంటల్ శస్త్రచికిత్సలు,స్కానింగ్ సేవలు చిన్నపిల్లల వైద్యం ఔట్ పేషెంట్ మరియు ఇన్పేషెంట్ సేవలు,కంటి శస్త్ర చికిత్సలు, టీ - హబ్ ద్వారా 56 రకాల రక్త పరీక్షలు, ఇతర వైద్య చికిత్సలు అధికంగా జరుగుతున్నాయని అన్నారు. ఇన్ పేషెంట్ రోగుల రికార్డు నిర్వహణకు ఉపయోగపడే విధంగా ఫైళ్లను తయారు చేసినందుకు సూపరింటెండెంట్ నీ మరియు సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. జిల్లా లో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మరింత మెరుగైన వైద్య చికిత్సల అందించే దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్యాధికారులు డాక్టర్ వాసు దేవరెడ్డి డాక్టర్ స్రవంతి ,డాక్టర్ భార్గవి , తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ అభ్యర్డులకు గ్రూప్ -2లో ఉచిత మాక్ టెస్ట్

## ఉచిత ఆఫ్ లైన్ మాక్ టెస్ట్ సద్వినియోగం చేసుకోవాలి మైనారిటీ జిల్లా అద్యక్షుడు : ఎండి యాకూబ్ పాషా

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.22/ అక్షరం న్యూస్**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్-2 ఉద్యోగ పరీక్షలకు హాజరుకానున్న మైనారిటీ అభ్యర్డుల కొరకు రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ హైద్రాబాద్ వారు నిర్వహిస్తున్న ఉచిత ఆఫ్ లైన్ మాక్ టెస్ట్ ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షుడు ఎండి.యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క మాక్ టెస్ట్ లు డిసెంబర్ నెల 2,3,9,10 తేదీలలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్డులు ఈ నెల 29 తేదీ లోపు రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ హైద్రాబాద్ తో పాటు తమ జిల్లాలలోని మైనారిటీ సంక్షేమ కార్యాలయాల్లో బయోడేటా, హాల్ టిక్కెట్ జిరాక్స్ లు జతపరచి సమర్పించాలన్నారు. ఇట్టి అవకాశాన్ని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లిం, క్రిష్టియన్, సిక్కు, జైన్, బౌద్ధ మరియు పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 8520860785లో సంప్రదించాలని తెలిపారు.



# అంతర్గత అభ్యర్థులకు రాత పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిఎం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 22 అక్షరం న్యూస్:**
సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ఖాళీగా ఉన్న 2-సర్వే మజ్దూర్, 4-డంప్ మెన్-ట్రిప్ మెన్, 4-ఆఫీస్ అటెండెంట్ పోస్టుల భర్తీ కోసం శుక్రవారం సెక్యూరిటీ విభాగం రీడింగ్ హాలులో అంతర్గత అభ్యర్థులకు రాత పరీక్షను నిర్వహించడం జరిగినది. ఈ భర్తీలో భాగంగా సర్వే మజ్దూర్ పోస్టుల కొరకు 13 మంది , డంప్ మెన్-ట్రిప్ మెన్ పోస్టుల కొరకు 6 మంది, ఆఫీస్ అటెండెంట్ పోస్టుల కొరకు ఒక్కరు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, మొత్తం 18 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనారు. పరీక్షల నిర్వహణను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు పరీక్ష కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించారు. ఈ పరీక్షల ఫలితాలను బుధవారం సాయంత్రం ప్రకటించి, జి.యం. కార్యాలయం నందు గల నోటీసు బోర్డులో అభ్యర్థులకు అందుబాటులో ఉంచారు. నిర్వహణలో పరీక్షల కన్వీనర్, ఎస్వోటుజియం జి.రఘుపతి, ఓ.సి.-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, డి.జి.యం. కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సర్వే విభాగాధిపతి డి.జనార్దన్ రెడ్డి, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, సీనియర్ పర్సనల్ అధికారులు మతీన్ హుస్సేన్, రాజేశం, పర్సనల్, సెక్యూరిటీ విభాగాల సిబ్బంది, పాల్గొన్నారు.

## ~ణేష్ నర్సింగ్ హోమ్ వైద్యురాలి పై చర్యలు తీసుకోవాలని డిఎం. హెచ్ కు ఫిర్యాదు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.22/ అక్షరం న్యూస్**

గణేష్ నర్సింగ్ హోమ్ వైద్యురాలి పై చర్యలు తీసుకోవాలని డిఎం. హెచ్ డా.భాస్కర్ నాయక్ కు మేదర బస్తికి చెందిన బొమ్మోజు నాగ మహేశ్వరి ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం జూన్ నెలలో డెలివరీ కోసం గణేష్ నర్సింగ్ హోమ్ లో చేరడం జరిగిందని, ఆపరేషన్ నిర్వహించిన నెల రోజుల నుంచి కడుపునొప్పి వస్తుందని అక్కడ గడ్డలు ఏర్పడ్డాయని, డాక్టర్ బాసంతిని సంప్రదించడం జరిగిందని, వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చిన అనంతరం ,ఒక కుట్టును కత్తిరించి ఏమీ లేదని ఇంటికి పంపించేయడం జరిగిందని, ఆ తర్వాత నుంచి ఆపరేషన్ చేసిన చోట రంధ్రం ఏర్పడి చీము కారణంతో పాటు రక్తం బయటికి వస్తుందని, ఆపరేషన్ వల్ల జరిగిన నష్టాన్ని డాక్టర్ బసంతికి వివరిస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించి నాకు సంబంధం లేదంటూ బుకాయిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొంది.వైద్యురాలి పై తగిన విచారణ నిర్వహించి న్యాయం చేయాలని వేడుకుంటూ డిఎం.హెచ్.ఓ కు ఫిర్యాదులో పేర్కొంది.

## గర్భస్థలింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు



**భద్రాద్రి జిల్లా/ భద్రాచలం/ నవంబర్.22/ అక్షరం న్యూస్**

గర్భస్థ నిర్ధారణ పరుక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డిప్యూటీ డిఎం.హెచ్.ఓ ఆర్పీ చైతన్య మరియు డిప్యూటీ డెమో ఫైజ్ మోహిఉద్దీన్ హెచ్చరించారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోకి పలు అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్స్ ను సందర్శించి " ఎఫ్" ఫాం పై ఆడిట్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో పని చేసే వైద్యులు మరియు వైద్య సిబ్బంది అన్ని రకాలుగా అర్హత కలిగి ఉండాలని, అనుమతులు లేని ఆసుపత్రులను, ల్యాబ్ లను సీజ్ చేయడం జరుగుతుందని,అట్టి వ్యక్తులపై క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కేడీసీసీ బ్యాంకులో డిపాజిట్ చేయండి...

### అత్యదిక వడ్డి పొందండి

**బ్యాంకు మేనేజర్ ఎల్.గాంధీ నాయక్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 22 అక్షరం న్యూస్:**

కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి. లో డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోగలరని సెంటినరి కాలనీ (రత్నాపూర్) బ్యాంక్ మేనేజర్ ఎల్.గాంధీ నాయక్ కోరారు. రామగిరి మండలం ఆదివారంపేట గ్రామములో ఇంటింటికి వెళ్ళి ఫిక్సడ్ డిపాజిట్ల పై వస్తు న్న వడ్డీ శాతం గురించి అవగాహన ఆయన కలిపించారు. సీనియర్ సిటిజన్ లకు 8.10 శాతం, 7.6 శాతం వడ్డి బ్యాంకు కల్పిస్తున్నట్లు తెలియ చేశారు. బ్యాంకు యందు లాకర్ సౌకర్యం, బం గారు ఆభరణముల పైన 5000/- గ్రాముకు ఋణమును, గృహనిర్మాణ రుణం, కొనుగోలు కొరకు రుణం, విద్యా ఋణములు, వ్యవసాయ ఋణములు, వ్యవసాయే -తర ఋణములు ఈ బ్యాంక్ ద్వారా ఇవానున్నట్లు ఆయన వివరించారు.ఖాతాదారులందరూ ఫోన్ పే గూగుల్ పే కే డి సిసి అప్లికేషన్ సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. వినియోగదారులు బ్యాంకు సమ యంలో ఈ సెల్ నెంబర్: 9121014904కుఫోన్ చేస్తే అన్ని వివరాలు అందించబడతాయి అన్నారు.

## కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడా)కు హైకోర్టు బ్రేక్

### కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వల్ల గిరిజనులకు అన్యాయం : భూక్యా.సాయి కిరణ్

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ నవంబర్.22/ అక్షరం న్యూస్**

కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా)ను ఏర్పాటు చేస్తున్నట్టు జీ.ఓ.177 ద్వారా ప్రభుత్వం కుడా కు ఆమోదం తెలపడంతో .....కుడా ఏర్పాటుతో గిరిజనులకు అన్యాయం జరుగుతుందని భూక్యా సాయి కిరణ్ తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ నెంబర్ 32733/2024 ద్వారా సీనియర్ న్యాయవాది శ్రీ.జి.రవిచంద్ర శేఖర్ పిటిషన్ దాఖలు చేయగా నేడు హైకోర్టు జస్టిస్ కె.లక్ష్మణ్, పిటిషనర్ తరపున రవిచంద్ర శేఖర్, ప్రభుత్వం తరుపున గవర్నమెంట్ ప్లీడరు వాదనలు విన్న ధర్మాసనం సదరు గవర్నమెంట్ ప్లీడరు ను కౌంటర్ ద్వారా సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ కేసును 12-12-2024 కు వాయిదా వేసిందని సాయి తెలిపారు. కుడా ఏర్పాటుతో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కుడా వల్ల గ్రామీణ ప్రాంతాల వారు ముఖ్యంగా గిరిజనులు హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కుడా ఏర్పాటుతో జాతీయ ఉపాధి హామీ పథకం వారికి గొడ్డలి పెట్టులా మరే ప్రమాదం ఉందన్నారు.

# ఐదు పంచాయితీల పంచాయితీ తేలేది ఎన్నడు!!

**ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అయినా తెగని పంచాయితీ.**

**బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షునిగా కొండ చరణ్ నియామకం.**

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం/ 22 నవంబర్ /అక్షరం న్యూస్:**

భద్రాచలం అభివృద్ధికి ఐదు పంచాయతీల సమస్య పరిష్కారం కాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా గురువారం సుభాష్ నగర్ కాలనీ లో పర్యటించారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లిన ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని భద్రాచలం ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అయినా విలీన పంచాయితీల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని విమర్శించారు.పట్టణంలో సేకరించిన చెత్తను డంపు చేసేందుకు డంపింగ్ యార్డ్ లేకపోవడంతో కరకట్ట దగ్గర గోదావరి ఒడ్డున చెత్తను డంపు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.తెలంగాణ ప్రాంతం కోసం ఎట్టపాకలో ఏర్పాటుచేసిన జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఆంధ్ర ప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో ఈ ప్రాంత వాసులకు పాలిటెక్నిక్ చదువు దూరమైందన్నారు.ఈ ఐదు మండలాల సమస్య పరిష్కారం అయితే తప్ప భద్రాచలం అభివృద్ధి సాధ్యమయ్యేలా లేదని,భద్రాద్రి దేవాలయానికి చెందిన 900 ఎకరాల భూములు ఆంధ్రలో కలవడంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు.భద్రాచలంలో విస్తీర్ణం లేకపోవడంతో ఇండ్లలోని చెత్తను కూడా బయట వేసుకోలేని సమస్య ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.గోదావరి వరదలు వచ్చినప్పుడు మాత్రమే ప్రభుత్వాలకు భద్రాచలం గుర్తుకు వస్తుందని వరదల సమయంలో హామీలు ఇచ్చి మర్చిపోవడం పరిపాటిగా మారిందని విమర్శించారు.వరద ముంపు నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,కరకట్ట ఎత్తును పెంచాలని,దక్షిణ అయోధ్యగా పేరు గాంచిన భద్రాచలం ఆలయానికి 11 ఏళ్ళుగా కమిటీ నియమించక పోవడంతో అభివృద్ధి కుంటుపడిందని వెంటనే ప్రభుత్వం స్పందించి ఆలయ కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షునిగా కొండ చరణ్ ను నియమించడం జరిగింది.ఈకార్యక్రమంలో లిజిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్,జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు,స్టాలిన్, వినోద్,కొప్పుల నారాయణ, కనకరాజులి తదితరులు పాల్గొన్నారు.

# త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూలీ లైన్లో సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం

**-250 ఇండ్లలో సోదాలు ... - అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు...-డిఎస్పి రెహమాన్...**





**భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం/నవంబర్ 22/అక్షరం న్యూస్ :**

త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూలీ లైన్ లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు నిర్వహించారు. సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 16 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అదే విధంగా 11 వాహనాలకు 2400/- రూపాయల జరిమానా విధించారు. ఇద్దరు బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి సుమారుగా 14,000/- ల రూపాయల మద్యం బాటిలను సీజ్ చేశారు. అనంతరం కూలీ లైన్ కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక, సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామనితెలిపారు. మట్కా,జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ ఆమోద సభలకు హాజరుకావాలని ఎస్సీ కమిషన్ సభ్యునికి ఆహ్వానం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి జ్యోతిభవన్లో) శుక్రవారం నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు, శ్రీ వడ్డేపల్లి రామచందర్ ను (న్యూఢిల్లీ) మర్యాదపూర్వకంగా కలిసి నవంబర్ 26 నుండి డిసెంబర్ 6 వరకు జరిగే, భారత రాజ్యాంగ ఆమోద సభలకు రావాలని పలువురు అంబేద్కర్ భవన నిర్మాణ చారిటబుల్ ట్రస్ట్ నాయకులు ఆహ్వానం పలికారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లా మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్ ని, రామగుండం సిపి (పోలీస్ కమిషనరేట్) ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, వీరిని కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు(గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ), ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్, శనిగరపు రామస్వామి ,,గాలి పల్లి రాజేష్ , కొంకటి సిద్ధార్థ ఉన్నారు .

# పంట అవశేషాలకు నిప్పు పెట్టడంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది

**... జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి -వరి కొయ్యలు నేలలో కలియ దున్నే పద్ధతి అవలంభించాలి**



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -22 అక్షరం న్యూస్**

వరి పంట కోత అనంతరం పంట అవశేషాలకు నిప్పు పెట్టడం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గతంలో వరి పంట కోత అనంతరం వరి గడ్డిని కోసి గడ్డి వాములుగా దాచుకొని పశువులకు మేతగా వాడుకునేవారని, కూలీల కొరత, హార్వెస్టర్ వినియోగం పెరిగాక, పై పై నే వరి గడ్డిని కోయడం వలన గడ్డి కట్టలు కట్టేందుకు పనికి రాక, అలానే వదిలి వేసి తర్వాతి పంట వేసుకునేందుకు పంట అవశేషాలను కాల్చడం చేస్తున్నారని, ఈ చర్యతో పర్యావరణానికి పెను ప్రమాదం అని అన్నారు.పంట అవశేషాలు తగలబెట్టడం వల్ల ఉత్పత్తి అయ్యే వేడి భూమిలోకి దాదాపు ఒక సెంటీమీటర్ లోతు వరకు వ్యాపించడం వలన భూమి ఉష్ణోగ్రత 33.8 డిగ్రీల నుండి 42.2 డిగ్రీల వరకు పెరిగి, భూమిపై ఉండే పొరలలో తేమ ఆవిరైపోవడంతో పాటు, ఉపయోగకరమైన బ్యాక్టీరియా శిలీంద్రాలు నశించిపోయి భూమి సారం, సేంద్రియ నాణ్యత దెబ్బతింటుంది అన్నారు. వరి కొయ్యలు నేలలో కలియ దున్నడం వల్ల ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుందని, మొక్కలకు 2 శాతం యూరియా,4 శాతం పాస్ఫరస్ అదనంగా లభిస్తుందని , సేంద్రియ ఎరువుగా ఉపయోగపడి, సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు ఐదు నుంచి పది శాతం పెరుగుతాయన్నారు. ఒకసారి కొయ్య కాళ్ళను కాల్చితే వ్యవసాయం 20 ఏళ్లు వెనుకబడినట్లేనని, మట్టిలో కోటాను కోట్ల సూక్ష్మ జీవులు ఉంటాయని, పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు కూడా కొయ్య కాళ్ళను తగలబెట్టినప్పుడు చనిపోతాయని ఆయన తెలిపారు. రోటవేటర్ తో దున్నడం వల్ల కొయ్య కాళ్ళను చిన్న చిన్న ముక్కలుగా పౌడర్ గా మార్చవచ్చని, తర్వాత రెండు బస్తాల సూపర్ వేసి దున్నితే భూమి సారవంతంగా మారుతుందని, దీని వల్ల 10 ట్రాక్టర్ల మట్టి వేసినట్లు అవుతుందని, ఎకరాకు భూసారం పెరిగి పంట దిగుబడి పెరుగుతుందని ఆయన తెలిపారు. భూ భౌతిక స్థితికి పెను విఘాతం కలిగే పనులు చేయరాదని, పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల కలిగే నష్టాల పై అవగాహన కలిగి వరి కొయ్యలు నేలలో కలియ దున్నే పద్ధతి అవలంభించాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఆదిరెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కంటి శస్త్ర చికిత్సలను వినియోగించుకోవాలి

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### మొదటి రోజు విజయవంతంగా జరిగిన 4 కంటి శస్త్ర చికిత్సలు



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -22 అక్షరం న్యూస్**

జిల్లా ఆస్పత్రిలో 15 లక్షల రూపాయలతో కంటి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేశామని, ఈ రోజు కంటి శస్త్ర చికిత్సలను ప్రారంభించామని,ఈ సదుపాయాన్ని పేషంట్స్ జిల్లా ప్రజలు వాడుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభమైందని, మొదటిరోజు విజయవంతంగా 4 కంటి శస్త్ర చికిత్సలు ఆప్తామాలజిస్ట్ వైద్యులు డాక్టర్ సబీహా మరియు డాక్టర్ సింధూర నిర్వహించారని అన్నారు. కంటి శస్త్ర చికిత్స అవసరమైన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని, నైపుణ్యం అనుభవం కలిగిన వైద్యులు, అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని అవసరం ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# చలి పెరిగింది..

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -22(అక్షరం న్యూస్ )**

చలి తీవ్రత పెరుగుతోంది. రోజురోజుకూ జిల్లా లో రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గిపోతున్నాయి. దీంతో చలి తీవ్రత పెరుగుతోంది.సాధారణంగా నవంబర్ నుంచి మార్చి నెలల మధ్య కాలాన్ని చలిగాలుల సీజన్‌గా చెప్తుంటారు. మరీ ముఖ్యంగా డిసెంబర్, జనవరి నెలల మధ్య చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుంది. అయితే ఈసారి మాత్రం నవంబర్ నెల మధ్య నాటికే చలిగాలులు మొదలయ్యాయి జిల్లాలో 10 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.చలి తీవ్రత రోజురోజుకి పెరుగుతోంది. రాత్రి వేళల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో జనాలు వణికిపోతున్నారు. సాయంత్రం అయ్యిందంటే ఇంటి నుంచి బయట కాలుపెట్టలేని పరిస్థితి నెలకొంది. రాత్రి ఎనిమిది గంటలు దాటితే రహదారులు నిర్మానుష్యంగా మారిపోతున్నాయి .స్వెట్టర్లు, మంకీక్యాప్‌లు ధరిస్తున్నారు. ఉదయం సమయంలో చాయ్ దుకాణాల వద్ద జనం ఎక్కువగా కనపడుతున్నారు. ప్రజలు స్వెట్టర్లు, క్యాప్‌లు కొనుగోలు చేయడానికి దుకాణాల వద్ద గుమిగూడుతున్నారు. ప్రజలు రక్షణ చర్యలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.రానున్న రోజుల్లో చలి మరింత పెరగనుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. చలి నుంచి వృద్ధులు చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని గోరువెచ్చని నీళ్లు తాగడంతో పాటు ముదురు రంగు దుస్తులు ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు

# ఘనంగా ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవ వేడుకలు







**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 21(అక్షరం న్యూస్)**

ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం వేడుకలను నిర్వహించిన ముదిరాజులు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని 11 మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు తమ తమ కార్యాలయాల వద్ద మత్స్య పారిశ్రామిక శాఖ సంఘం జెండాలను ఎగరవేశారు ఈ సందర్భంగా పలువురు మత్స్య కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ.ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం జరుపుకోవాడం ఎంతో ఆనందంగా ఉందని మత్స్య సంపదను పెంపొందించాల్సిన బాధ్యత ముదిరాజు కులస్తులందరిపై ఉందని గుర్తు చేశారు, మరియు ముదిరాజ్ కులస్తులను బి సి డి. నుండి బి సి ఎ వర్గీకరణకు మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మరియు మత్స్య కార్మికులకు చెరువులలో చేపలు పట్టుకునేందుకు వీలుగా రాయితీపై వలలు ద్విచక్ర వాహనాలు మరియు ఫోర్ వీల్స్ వెహికల్స్ ని తెప్పలను అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్లు సీట్ల శ్రీనివాస్ ముదిరాజ్ రాయల రాజేశం ముదిరాజ్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు ఈ సురేష్ ముదిరాజ్ ఓదెల సంఘ అధ్యక్షులు మంద కొమురయ్య పో సంఘం అధ్యక్షులు పిట్టల అంజయ్య. ముదిరాజ్ బండారి రాము ముదిరాజ్ సోప్పరి సంపత్ ముదిరాజ్ పల్లె కుమార్ ముదిరాజ్ అక్కల సుధాకర్ ముదిరాజ్ పిట్టల సత్యనారాయణ ముదిరాజ్ పిట్టల సదయ్య ముదిరాజ్ సిలువేరు రాజేందర్ ముదిరాజ్ మరియు బండారి పోచారం మారలేని రాజేందర్ రెడ్డి జంపయ్య తోపాటు

# ప్రభుత్వ విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 22.**

ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కళాకారులు కలల ద్వారా ప్రజలను చైతన్యం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా నిర్మాణ బాధ్యులు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్నపు సోమయ్య అన్నారు. శుక్రవారం ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని పెరమండ్ల జగన్నాథ్ భవన్లో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు అలవాల రామకృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కళాకారులు తమ కలల ద్వారా పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై తమ కలల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కళాకారులకు పిలుపునిచ్చారు.వర్గ పోరాటాలను ఉదృతం చేయడం వల్ల సమాజంలో గుణాత్మకమైన మార్పులు జరుగుతాయని వారు గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ కళాకారులకు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ఈ సమావేశం లో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు,జిల్లా కమిటీ సభ్యులు నూనె శ్రీనివాస్,మచ్చ వెంకన్న,బోర స్వామి,నాగరాజు,మన్నెం మల్లేష్,దగ్గుపాటి ఎల్లమ్మ, వద్దూరి నరేందర్,ఉప్పలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రైట్ పాఠశాలల నిర్వహకులపై చర్యలుతీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్. ఏఐటియుసి. డిమాడ్.



**నాగర్ కర్నూల్ నవంబర్ 21(అక్షరం న్యూస్ )**

ఫిట్నెస్, లేని బస్సులు,%d% పరిమితి మించి, బస్సులు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ పాఠశాలల నిర్వహకులపైచర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ డిమాండ్ చేస్తూ గురువారం నాగర్కర్నూల్ జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ డిటిఓ బాలు కు ఏఐఎస్ఎఫ్, ఏఐటియుసి,వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మన జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్ బస్సులను ఇష్టానుసారంగా ఫిట్నెస్ లేకుండా అదేవిధంగా అర్హత లేని డ్రైవర్లతో స్కూల్ బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నటువంటి ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డి టి ఓ బాలు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఎఐటియుసి, జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు, మధు గౌడ్, సంయుక్తంగా మాట్లాడుతూ ఉన్నత అధికారులు స్కూల్ బస్సులను తనిఖీలు చేసి ఫిట్నెస్ లేని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి నితిన్, నాయకులు ప్రసాదు, శివ కేశవ్, రాజు తదిరులు పాల్గొనడం జరిగింది.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ మినీ జంబోరి లో గాయత్రి విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 22 అక్షరం న్యూస్**

ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ వేడుకలలో భాగంగా తెలంగాణ స్టేట్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 9 వ తేది నుండి 11వ తేది వరకు హైదరాబాద్ లో నిర్వహించిన స్టేట్ మినీ జంబోరి లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థినులు గైడ్స్ చంద్రకారి లయవర్ధిని పొలవేని విష్ణుప్రియ లు పాల్గొని ప్రశంసా పత్రాలు పొందినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో బాల్యం నుండే సేవా గుణాన్ని దేశ భక్తిని పెంపొందించాలనే ఒక మంచి ఆశయంతో మా పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు మేము ఆశించిన దాని కన్నా ఎక్కువ సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ గా తమ పేర్లను నమోదు చేసుకొని పలు సందర్భాలలో తమ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపి ప్రశంసా పత్రాలు సాధించిన ఇరువురు గైడ్స్ ని గైడ్ కెప్టెన్ స్రవంతి లను వారికి పెద్దపల్లి ఇన్స్పెక్టర్ కే ప్రవీణ్ కుమార్ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# 149 అక్రమ ఇసుక తరలింపు వాహనాల పట్టివేత

### .. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**25 లక్షల 99 వేల జరిమానా వసూలు**

**ఇక నుంచి అక్రమ ఇసుక తరలింపుకు ట్రాక్టర్ కు 25 వేలు, టిప్పర్ కు లక్ష రూపాయల జరిమానా**

**సాండ్ ట్యాక్సీ ద్వారా 24 గంటల్లో ఇసుక డెలీవరి**

**అక్రమ ఇసుక రవాణా పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ - 22 అక్షరం న్యూస్**

పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ 21 నాటికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 149 వాహనాలను నిర్బంధించి 25 లక్షల 99 వేల 790 రూపాయల జరిమాన వసూలు చేసినట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పెద్దపల్లి జిల్లాలో ఆక్రమంగా ఇసుక తరలిస్తున్న 86 ట్రాక్టర్లు, 63 టిప్పర్లు, ను పట్టుకొని కేసులు బుక్ చేశామని, వీరి వద్ద నుంచి ఇప్పటి వరకు 25 లక్షల 99 వేల 790 రూపాయల జరిమాన వసూలు చేశామని అన్నారు. ఇక నుంచి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలించే ట్రాక్టర్ నుంచి 25 వేల రూపాయలు, టిప్పర్ నుంచి లక్ష రూపాయల జరిమానా వసూలు చేయడం జరుగుతుందని, ఇదే కాకుండా అక్రమ ఇసుక రవాణా దారుల పై సెక్షన్ 379,21 ఎంఎండిఆర్ యాక్ట్ 1957 , పీడి యాక్ట్ ల క్రింద కేసు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లా ప్రజలు ఇసుకను ఆన్ లైన్ ద్వారా సాండ్ ట్యాక్సీ నందు బుక్ చేసుకోవాలని, బుక్ చేసుకున్న 24 గంటలలో ఇసుక డెలివరీ చేయడం జరుగుతుందని, సాండ్ ట్యాక్సీ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అనారోగ్యంతో వ్యక్తి మృతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ఇల్లందు/నవంబర్ 22 (అక్షరం న్యూస్)**

ఇల్లందు మండలం లోని మాణిక్యారం గ్రామానికి చెందిన రామటేంకి సమ్మక్క వయస్సు 102 అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం మహ్నం 12 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

# మహిళా సాధికారతకు వీ-హబ్ తోడ్పాటు

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### వీ-హబ్ ప్రతినిధులతో బేటి నిర్వహించిన కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ - 22 అక్షరం న్యూస్**

జిల్లాలోని మహిళల సాధికారత సాధన కోసం వీ-హబ్ తోడ్పాటు అందిస్తుందని, దీనిని వినియోగించుకొని మహిళలు పారిశ్రామికవేత్త లుగా ఎదగాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వీ- హబ్ ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణా శ్రీ తో కలిసి సమావేశమయ్యారు. మహిళ సంఘాల చే ఏర్పాటు చేసే చిన్న, కుటీర పరిశ్రమలు, వాటి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం, లాభసాటిగా మహిళలు వ్యాపారం చేయడానికి అవసరమైన శిక్షణ తదితర అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి జిల్లాలోని ప్రసక్తి మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసే వ్యాపారాలకు మంచి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు.వీ-హబ్ ప్రతినిధులు అందించే సహకారాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, మన జిల్లాలో మహిళా సాధికారత దిశగా మనమంతా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీ-హబ్ ప్రతినిధులు సీతా, జహీద్ అక్తర్ షేక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి తాసిల్దార్




**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 22(అక్షరం న్యూస్)**

స్పెషల్ కాంపెయిన్ డే సందర్భంగా 01.01.2025 నాటికీ 18 సం. రాలు నిండిన యువతి యువకులు కొత్త ఓటరు నమోదు మరియు సవరణ, మార్పులు చేసుకొనుటకు అవకాశం ఉన్నందున మీ. మీ గ్రామములోని బూత్ లెవెల్ అధికారులు తేది. 23.11.2024 శనివారం మరియు తేది. 24.11.2024 అదివారం రెండు రోజులు ఓటరు ప్రత్యేక నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెయిన్ కలదు. కావునఆ మీరు మీ సంబందిత పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ధరఖాస్తులు సమర్పించగలరు కావున ఇట్టి అవకాశన్ని సంద్వినియోగం చేసుకోగలరు తాసిల్దార్ బి యాకన్న ఒక ప్రకటనలో తెలియజేశారు

# కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడా)కు బ్రేక్??



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 22 నవంబర్/ అక్షరం న్యూస్: ఱ**

కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా)ను ఏర్పాటు చేస్తున్నట్టు జీ.ఓ.177 ద్వారా ప్రభుత్వం కుడా కు ఆమోదం తెలపడంతో కుడా ఏర్పాటు అయితే గిరిజనులకు అన్యాయం జరుగుతుందని భూక్యా సాయి కిరణ్ తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ నెంబర్ 32733/2024 ద్వారా సీనియర్ న్యాయవాది శ్రీ.జి.రవిచంద్ర శేఖర్ పిటిషన్ దాఖలు చేయగా నేడు హైకోర్టు జస్టిస్ కె.లక్ష్మణ్,పిటిషనర్ తరపున రవిచంద్ర శేఖర్,ప్రభుత్వం తరుపున గవర్నమెంట్ ప్లీడరు వాదనలు విన్న ధర్మాసనం సదరు గవర్నమెంట్ ప్లీడరు ను కౌంటర్ ద్వారా సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ కేసును 12-12-2024 కు వాయిదా వేసిందని సాయి తెలిపారు.కుడా ఏర్పాటుతో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కుడా వల్ల గ్రామీణ ప్రాంతాల వారు,ముఖ్యంగా గిరిజనులు హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.కుడా ఏర్పాటుతో జాతీయ ఉపాధి హామీ పథకం వారికి గొడ్డలి పెట్టులా మరే ప్రమాదం ఉందన్నారు.

# డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆంటీ బయోటిక్స్ మందులు వాడొద్దు

**.... వ్యాధి నిరోధక శక్తి పెంపుదలకు శ్రద్ధ తీసుకోవాలి.... మందుల వాడకంలో డోస్, డ్యూరేషన్ సమతుల్యత పాటించాలి**

**.... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి**



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 22 అక్షరం న్యూస్:**
గుర్తింపు పొందిన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆంటీబయాటిక్స్ మందులు వాడకూడదని దీనివల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గి ఆయువు ప్రమాణ స్థాయి తగ్గిపోతుందని పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్నకుమారి తెలిపారు. ఆంటీ బయోటిక్స్ మందులు వాడే సమయంలో విధిగా డోస్ ఎంత డ్యూరేషన్ ఎంతవరకు వాడాలి అనే విషయం పాటించాలని ఆమె సూచించారు. అధిక డోస్ ఆంటీ బయోటిక్స్ మందులు వాడడం వల్ల భవిష్యత్తులో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోయి ఎన్ని మందులు వాడినా రోగాలు తగ్గకుండా పోతాయని ఆమె తెలిపారు. ప్రపంచ ఆంటీ మైక్రోబియల్ నిరోధకత వారోత్సవాలలో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని ఆర్ .ఎం. పీ, పి. ఎం. పి లకు అవగాహణ కార్యక్రమంను జిల్లా అధికారుల సమీకృత కార్యాలయము లోని సమావేశ మందిరంలో నిర్వహించామని అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్న ప్రసన్న కుమారి అన్నారు. ఈ సందర్భంగా వ్యాధి నిరోధకత ఎలా ఏర్పడుతుందో వివరించి, ఆంటీ మైక్రోబియల్ నిరోధకత రాకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో వివరించారు. ముఖ్యంగా ఆంటి బయాటిక్స్ ఎప్పుడు ఇవ్వాలి మరియు ఎప్పుడు ఇవ్వకూడదో తెలుసుకొని ఉండాలి ఆంటి బయాటిక్ నిరోధకత నుండి మీరు, మీ రోగి మరియు మీ కుటుంబమును రక్షించుకొనుటకు జాగ్రత్తలు తీసుకొనుట. ఆంటి బయాటిక్స్ బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ చికిత్స కు మాత్రమే వాడాలన్నారు. వీటిని వైరస్ ఇన్ఫెక్షన్స్ చికిత్సకు వాడరాదు మరియు మీ రోగికి ఎందుకు వాడకూడదో చెప్పాలన్నారు. ఆంటీ బయాటిక్స్ వాడేముందు సరియైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి. వ్యాదికి సరియైన ఆంటి బయాటిక్స్, సరియైన మోతాదు, సరియైన వ్యవది వరకు ఇవ్వాలిప్రజలు నిర్ధేశించిన వ్యాది నిరోధక టీకాలు తీసుకునేలా ప్రోత్సహించాలి. రోగిని తరలించినప్పుడు ఆంటి బయాటిక్స్ నిరోధకత ఇన్ఫెక్షన్లు సోకకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. రోగులకు వారి ద్వారా వ్యాది వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించా లన్నారు. (ప్రస్తుతమున్న అవుట్ బ్రెక్స్ (ప్రభావిత వ్యాదులు) పై సమాచారం అందించాలి. ఆరోగ్య సేవకులు సేవ అందించినప్పుడు సోకే ఇన్ఫెక్షన్ ( హెల్త్ కేర్ అసోసియేటేడ్ ఇన్ఫెక్షన్స్) వలన ఆంటి బయాటిక్ నిరోధకత వస్తుంది ఇది చికిత్స చేయటం కష్టం. అందుకు జాగ్రత్త వహించాలి అని అన్నారు. ఈ సమావేశం లో ప్రోగ్రాం అధికారులు డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డా. బి. శ్రీరాములు, ఆర్. ఎం. పి., పి. ఎం. పి. ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అజీజ్, అధ్యక్షుడు శ్రీనివాస్ మూర్తి, జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, ట్రెజరర్ టి. శంకర్, ప్రచార కార్యదర్శి ఆర్. శంకర్ గారు, డివిజన్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆక్యూపంక్చర్ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ని ఆక్యుపంచర్ తెరపిస్ట్ అందరూ పాల్గొనాలి టీ.ఏ.పిఏ జిల్లా కన్వీనర్: జి.సుగుణరావు**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.22/ అక్షరం న్యూస్**
ఆక్యుపంచర్ తెరపిని, కేంద్ర ప్రభుత్వం ఇటీవల గుర్తించిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆక్యుపంచర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆక్యుపంచర్ తెరపిస్ట్, తెలంగాణ ఆకుపంచర్ ఆక్యుప్రెషర్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ( టీ.ఏఏ.పిఏ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ హెచ్ఆర్. జి. సుగుణారావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈనెల 24 ఆదివారం, హైదరాబాదులోని విశ్వేశ్వరయ్య భవన్లో రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, గౌరవ అతిథులుగా కే లక్ష్మణ్(ఎంపీ రాజ్యసభ), గణేష్ (ఎమ్మెల్యే కంటోన్మెంట్), డాక్టర్ జయప్రకాష్ నారాయణ లోక్సత్తా పార్టీ ఫౌండర్, వకులాభరణం కృష్ణమోహన్ బీసీ కమిషన్ చైర్మన్, ఫిరోజ్ ఖాన్ కాంగ్రెస్ నాయకులు, కప్పర ప్రసాద్ బిజెపి నాయకులు, బైక్ రైడర్ హారిక మోహన్ ఆత్మీయ అతిథులుగా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన ఆక్కు పంచర్ వైద్యులు డాక్టర్స్ పి.బి లోహియా, రమణ కపూర్, తాప రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నేలపట్ల సుధీర్, పిఎస్ సాగర్, కోశాధికారి జి.సుభాష్, ప్రముఖ ఆక్యుపంచర్ తెరపిస్టులు రాష్ట్ర నాయకులు త్రివిక్రమ్, సుధాకర్, అనిల్ కుమార్, రవీందర్ సంఘాల, సత్యం, సుధాకర్, అరుంధతి, అనిరుద్ధ లు పాల్గొంటారని తెలిపారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆక్యూ పంచర్ మరియు ఆక్యు ప్రెషర్ ప్రాక్టీషనర్స్ అధిక సంఖ్యలోపాల్గొని సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 22 అక్షరం న్యూస్:**
రామగిరి మండలంలో సెంటినరీ కాలని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను చేయవలసిన కార్యక్రమాల గురించి లయన్స్ క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ సంపత్ రావు ,జోన్ చైర్ పర్సన్ రాజేందర్ ఆధ్వర్యంలో చర్చించడం జరిగింది . అనంతరం మాట్లా డుతూ లయన్స్ క్లబ్ సామాజిక సేవలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తూ, పేదవారికి సహాయం చేయడంలో ఏప్పుడు ముందుం టుందని, సామాజిక సేవలలో పాల్గొనేవారు సంప్రదించాలని అలాగే నూతన సభ్యత్వ నమోదు శుక్రవారం ప్రారంభించగా గుండ శ్రీనివాస్ , శ్రీపాద రావు , గొర్రె కొమరయ్య యాదవ్, బుదర్తి బుచ్చయ్య, ఆరేల్లి కొమురయ్య సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్, కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి,డైరెక్టర్స్ గంట వెంకటరమణ రెడ్డి, డా. శరణ్య మారుతి యాదవ్,పెద్దపల్లి లయన్స్ సూర సమ్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు డ్రైనేజీల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 22 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలోని 4,%డ% 9 వార్డులల్లో రైల్వే స్టేషన్ రోడ్డు మరియు సాయినగర్ చైతన్యపూరీ కాలని లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం రోజున శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే విజయరమణరావు పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 4,9వ వార్డులల్లో టియుఎఫ్ఐడిసి ప్యాకేజి 5 ద్వారా 1,93,49,000 రూపాయల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ పనుల నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి శంఖుస్థాపన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయా వార్డులో నాయకులు మహిళలు ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎరుకల కల్పన రమేష్ కొంతం రాజేశ్వరి తాడురి పుష్పలత శ్రీమాన్ ఎండీ సర్వర్ నాదీమ్ నూగ్గిళ్ల మల్లయ్య భూతగడ్డ సంపత్ శుభాష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడిన ఒకరికి రెండు రోజులు ట్రాఫిక్ డ్యూటీలు శిక్ష

**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 22 అక్షరం న్యూస్బీ**
మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల తీర్పు నిచ్చారు. శుక్రవారం వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ మొత్తం 17 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారు. వారిని విచారించిన న్యాయమూర్తి, .మంజుల గారు 17 మందికి 20,400 వేల రూపాయల జరిమానా విధించారు. అయితే అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామానికి చెందిన అవూల రమేష్ రూ.1000 రూపాయల జరిమానా తో పాటు సామాజిక సేవలో భాగంగా రెండు రోజులపాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పునిచ్చారు. శని, ఆదివారాల్లో రమేష్ ట్రాఫిక్ విధుల్లో ఉపయోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

## చెకుముకిలో మండల్ టాపర్ విశ్వభారతి విద్యార్థులు



**జ్యోతి నగర్ నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
జనవిజ్ఞాన వేదిక చెకుముకి సంబరాలు 2024 లో భాగంగా ప్రాథమిక పాఠశాల గాంధీ పార్క్, గోదావరిఖనిలో మండల స్థాయి చెకుముకి పోటీలు ఉమ్మడి రామగుండం జన విజ్ఞాన వేదిక మరియు చెకుముకి కన్వీనర్ గద్దె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో రామగుండం మండలం నుంచి 40 కి పైగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు మరియు 120 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రభుత్వ విభాగం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ టి బి సి విద్యార్థులు ఎస్. ఏలిజ యూ. అభిరామ్ మరియు పి. సాత్విక అలాగే ప్రైవేటు పాఠశాల విభాగం నుంచి విశ్వ భారతి హై స్కూల్, ఎన్ టి పి సి విద్యార్థులు వీ. చరణ్ జె. వెంకటనారాయణ రావు మరియు జె. మేఘన జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక నుంచి ద్వార సర్టిఫికెట్లు అందజేశారు. చెకుముకి ఉమ్మడి రామగుండం కన్వీనర్ గద్దె శ్రీనివాస్ గెలుపొందిన విద్యార్థులకు ఉచితంగా మెమెంటోలు మరియు మెడల్స్ ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పబ్బ శ్రీధర్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్, ఇందుమతి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం మండల్ ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను విశ్వభారతి చైర్మన్ యాదగిరి గౌడ్ మరియు హెడ్ మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయులు అభినందించారు.

## జి ఎంకు వినతి పత్రం అందజేత



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 22 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం పన్నూరు గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ పటేల్ రోడ్డు మరమ్మతులు చేయాలని కోరుతూ సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ 3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో ఓసిపి రెండు ప్రాజెక్టు కార్యాలయం పక్కనుండి శ్రీలంక క్వార్టర్స్ వరకు ఇంతకుముందు వేసిన రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిందని అవినీతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా ఆర్జీ 3 ఏరియా లోని %%2 జోన్ ఒకటి జూన్ 2 మరియు శ్రీలంక క్వార్టర్స్ లలో ఉన్న అన్ని రోడ్లకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినోద్ పత్రం సమర్పించిన వారిలో చేతి సుధాకర్ తాటి సతీష్ మోత్కూరు వెంకటేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్ సిద్ధం బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా మీడియా కమిటీ కో చైర్మన్ గా తాటిపల్లి నరసింహస్వామి...!




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ – 23 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన బుస్స దశరథమ్ నూతన జిల్లా మీడియా కమిటి సభ్యుల ఎంపిక ఏర్పాటు చెయ్యడం జరిగింది. ప్రస్తుతం మీడియాలో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తున్న వేములవాడ పట్టణానికి చెందిన తాటిపల్లి నరసింహస్వామిని జిల్లా కమిటీ విభాగంలో మీడియా కమిటీ కో చైర్మన్ గా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ లు, పట్టణ కమిటీ మెంబర్ లు అధ్యక్ష, ఉపాధ్యక్షులు పాల్గొనడం జరిగింది. జిల్లా మీడియా కమిటీ కు చైర్మన్ గా నియామక ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షులకు తాటిపల్లి నరసింహస్వామి ధన్యవాదాలు తెలుపుతూ తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్క ఆర్య సోదర, సోదరీమణులకు పేరుపేరునా అభినందనలు తెలియజేస్తూ ఆర్యవైశ్య సంఘానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని సంఘ సభ్యులు కోరిన విధంగా సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దడానికి మీడియా పరంగా ఎలాంటి ఆపద వచ్చిన తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ మీడియా పరంగా సహాయం అందించడంతోపాటు తానున్నానని భరోసా కల్పించి ఆర్యవైశ్య సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని నింపుతానని ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. తన ఎంపిక చేసినందుకు ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టుల కేసుల్లో న్యాయ రక్షణకు ప్రత్యేక న్యాయనిధి ఏర్పాటు చేయాలి

- ఎన్‌యూజే ఐ జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని డిమాండ్
- సంకట స్థితిలో స్థానిక పత్రికలు. చిన్న పత్రికల బలోపేతానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి
- లక్షలాది మంది ఆధారపడి ఉన్న పత్రిక మీడియా రంగాన్ని ఆదుకోవడాని ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



పెద్దపల్లి టౌన్ నవంబర్ 22 అక్షరం న్యూస్

విధి నిర్వహణలో జర్నలిస్టులపై అక్రమ కేసులు విరివిగా నమోదు అవుతున్న నేపథ్యంలో కేసుల నుంచి రక్షణకు ప్రత్యేక న్యాయ నిధి ఏర్పాటు చేసి జర్నలిస్టులను ఆదుకోవాలని ఎన్‌యూజే ఐ జాతీయ ఉపాధ్యక్షుడు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఫౌండర్ పురుషోత్తం నారగౌని డిమాండ్ చేశారు తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ పెద్దపల్లి జిల్లా జర్నలిస్టుల కమిటీ సమావేశం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది ఈ సందర్బంగా నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ జర్నలిస్టుల రక్షణ కోసం జర్నలిస్టు రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు పరచాలని అన్నారు జర్నలిస్టులపై దాడులు వేధింపులు మరియు తప్పుడు కేసుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే చట్టం తీసుకురావాలని కోరారు సమావేశంలో మంచిర్యాల సీనియర్ రిపోర్టర్ రాజ్ పటేల్ టీఎస్ జేయు ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ భూపాలపల్లి నాయకులు గట్టు రవీందర్ గౌడ్ హాజరయ్యారు లిప్రధాన డిమాండ్లులి 1.చిన్న పత్రికలను తక్షణమే గుర్తించి వాటిని ఎమ్పానెల్‌మెంట్‌లో చేర్చాలని కోరారు 2.సంక్షేమ పథకాలలో యూనియన్ల జోక్యం లేకుండా చూడాలి జర్నలిస్టుల సంక్షేమ పథకాలు నేరుగా అమలు చేయాలని యూనియన్ల జోక్యం లేకుండా వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు 3.మీడియా రంగానికి ప్రత్యేక పాలసీ రూపొందించి జర్నలిస్టుల భద్రత పత్రికా స్వేచ్ఛకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు 4. మీడియా ఉద్యోగుల సంక్షేమం జర్నలిస్టుల ఆరోగ్యం భద్రతకు సంబంధించిన బీమా పెన్షన్ మరియు ఇతర ఆర్థిక సహాయ కార్యక్రమాలను విస్తరించాలని సూచించారు అనంతరం నూతన జిల్లా కార్యవర్గం,అధ్యక్షుడు వడ్డేపల్లి రవీందర్ ఉపాధ్యక్షులు: కే రాజమల్లు, కే సురేష్, ఆర్ రాజు, పి. లక్ష్మీ నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా టి తిరుపతి గౌడ్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా కే.హరీష్, కే రవీందర్, బి. కుమార్ గౌడ్, డి. వెంకట్, సంయుక్త కార్యదర్శులుగా డి శ్రీనివాస్, ఏ ప్రసాద్, టీ సతీష్, బి సురేష్, కోశాధికారిగాఇజ్జగిరి వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా టి తిరుమలేష్, జి లవన్ కుమార్, ఒడ్నాల తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జర్నలిస్టు సంక్షేమానికే పాటుపడతాం పెద్దపెల్లి జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులు వడ్డేపల్లి రవీందర్ తిరుపతి గౌడ్ అన్నారు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పెద్దపల్లి జిల్లా పాత్రికేయ సమాజ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ పెద్దపల్లి జిల్లా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన వడ్డేపల్లి రవీందర్ తిరుపతి గౌడ్ లు అన్నారు. తమపై నమ్మకం ఉంచి తమపై ఈ బాధ్యతను పెట్టిన పెద్దపల్లి జిల్లా జర్నలిస్టు సమాజానికి కృతజ్ఞతలు తెలిపారు

# అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అశ్వరావుపేట/ 22 నవంబర్/ అక్షరం న్యూస్: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అక్కడ పోలీస్ సిబ్బంది క్వార్టర్స్ కోసం కేటాయించిన స్థలాన్ని కూడా పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులను పరిశీలించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని,ఏమైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలతో న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ వాటిని పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు.రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న పోలీస్ స్టేషన్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని,గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలని సూచించారు.కోడిపందాలు,జూదం అలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బందిని వర్టికల్స్ వారీగా వారి పని సామర్థ్యాన్ని గురించి తెలుసుకున్నారు.ఎవరికి కేటాయించిన విధులను వారిని సక్రమంగా నిర్వర్తించాలని తెలియజేసారు.విధులపరంగా ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ కరుణాకర్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు యాయాతి రాజు,శివరామకృష్ణ,దమ్మపేట ఎస్సై సై కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద యువతీ వివాహానికి బియ్యం వితరణ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -22(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం కు చెందిన కాంపల్లి అనిత -శ్రీ శే. రాజు ల కూతురు రిత్విక (శ్వేత )వివాహం ఈ నెల 28వ తేదీన వివాహం జరగనున్న నేపథ్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి తన వంతు సహాయంగా ఓబీసీ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి గున్నాల రమేష్ గౌడ్ 50 కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు స్థానికుల తో కలసి అందచేశారు. కుటుంబ సభ్యులు వారికీ కృతజ్ఞతలు తెలియచేశారు. ఇంకా ఎవరైన దాతలు ముందుకు వచ్చినిరుపేద యువతీ వివహానికి ఆర్థిక సాయం అందించాలనిపిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ కరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, పల్లె వెంకట్ బాబు, కాంపల్లి బాబు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్యాక్స్ చేర్మెన్ పై వీగిపోయిన అవిశ్వాసం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -22(అక్షరం న్యూస్ )

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి పై డైరెక్టర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం శుక్రవారం వీగిపోయింది. చైర్మన్ పై 9 మంది డైరెక్టర్లు అవిశ్వాస పెట్టిన విషయం తెలిసిందే. శుక్రవారం డిసిఓ రామకృష్ణ ఆధ్వర్యంలో ముస్తాబాద్ సొసైటీలో డైరెక్టర్లతో అవిశ్వాసానికి సమావేశమయ్యారు. చైర్మన్ తో కలిసి 13 మంది డైరెక్టర్లు ఉండగా అవిశ్వాసానికి మద్దతుగా నిమ్మల రవి, ఆరుట్ల భాగ్యమ్మ,బద్దిపడిగే బాల్ రాజు, పెంజర్ల బాలేశ్బు, మిరు దొడ్డి దేవేందర్ గాడిచర్ల రామ చంద్రం, కొండం వేణు, యరపు భూమయ్య లు హాజరయ్యారు. కనీస కోరం ఉండాలంటే ఏడుగురు సభ్యులు ఉండాలి ఎనమిది మంది సభ్యులు ఉండటం తో ఉదయం 11గంటలకు అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టారు.. అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే తొమ్మిది మంది డైరెక్టర్ల మద్దతు కంపల్సరీ. కోరానికి ఎనమిది మంది హాజరవ్వడంతో మధ్యాహ్నం.1. గంటల వరకు వేచి చూసి సమయం అయిపోయిందని డిసిఓ రామకృష్ణ అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రకటించారుచేర్మెన్ గా అన్నం రాజేందర్ రెడ్డి కొనసాగుతారని తెలిపారు.

## నైతికంగా మేమే గెలిచాం ..డైరెక్టర్లు

అవిశ్వాసం విగిన తరువాత .ఎనిమిది మంది డైరెక్టర్లు మీడియాతో మాట్లాడుతూ%శా% చైర్మన్ ఇష్టారాజ్యంగా సొసైటీ డబ్బులు వృధా చేయడంతో పాటు తనకు నచ్చిన వ్యక్తులను సంఘంలో ఉద్యోగులుగా నియమించడాన్ని నిరసిస్తూ అవిశ్వాస తీర్మానాన్ని పెట్టినట్టు వెల్లడించారు. కొంతమంది డైరెక్టర్లను ప్రలోభాలకు గురిచేసి వారి వైపు తిప్పుకున్నారని పేర్కొన్నారు. కానీ సాంకేతికంగా ఓడిపోయినప్పటికీ నైతికంగా తామే గెలిచినట్లు వెల్లడించారు. పదవి కాలం ఉన్నంతవరకు సంఘం బలోపేతంతో పాటు సొసైటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అడుకుంటూ రైతులకు మేలు జరిగే విధంగా తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఏది ఏమైనా ప్యాక్స్ లో అవిశ్వాసం పెట్టడం మొదటి సారి అని మండల ప్రజలలో చర్చనీయాంశంగా మారింది ఈ అవిశ్వాసం లో వైస్ చైర్మన్ నిమ్మల రవి, డైరెక్టర్లు కొండం వేణు రెడ్డి, గాడిచెర్ల రామచంద్రం. మిడిదొడ్డి దేవయ్య, బద్దిపడిగే బాల్ రాజేందర్ రెడ్డి, ఆరుట్ల భాగ్యమ్మ, పెంజర్ల బాలేశ్బు , గాడిచర్ల రామచంద్రం,యారపు భూమయ్యలు పాల్గొన్నారు

# ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ తో ఎన్టిపిసి విశ్రాంతఉద్యోగుల సమావేశం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పి సి రామగుండం లో ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం ఎన్టిపిసి రీజియన్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు, సీనియర్ మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు ని కలిసి ఎన్టిపిసి విశ్రాంత ఉద్యోగుల సమస్యల గురించి వివరించారు. విశ్రాంత ఉద్యోగుల కుటుంబ సభ్యుల, స్థానిక నిరుద్యోగుల ఉపాధి విషయమై మాట్లాడారు. ఇందుకు ఆర్ ఇడి సానుకూలంగా స్పందించి విశ్రాంతి ఉద్యోగుల సమస్యలపై తరుచూ గా సమావేశము ఏర్పాటు చేసి సమస్యలను సానుకూలంగా పరిష్కరించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. స్థానిక నిరుద్యోగులకు ఉపాధి విషయమై మరియు విశ్రాంత ఉద్యోగుల కుటుంబ సభ్యుల కు ఎన్టిపిసి సంస్థలో ఔట్ సోర్సు ఉద్యోగులగా అవకాశం కల్పించడంలో అనేక అవకతవకలు జరుగుతున్నట్లు ప్రచారము జరుగుతున్నది కావున యజమాన్యము అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. దానికి ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ పి ఏం ఈ శ్రమ పోర్టల్ ద్వారా నిరుద్యోగులు అప్లై చేసుకొవాలని వారికి మాత్రమే కాంట్రాక్టు ఉద్యోగాలు కల్పించాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందులోని అర్హులకు మాత్రమే ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎన్టిపిసి విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు ఆకుల రా%శీ%కిషన్, తిరుమల సురేందర్ దుర్గం నరసయ్య, ఏడేల్లి వెంకటేశ్వర్లు డి.లాలయ్య పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కడియం పరామర్శ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 22: మండలంలోని ఫతేషాపూర్ లో మృతి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు యామంకి శ్రీనివాస్, రఘునాథపల్లిలో మృతి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు గాదె భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులనుఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం సాయంత్రం పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి చిత్రపటానికి కడియం శ్రీహరి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాద్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మాసాన్పల్లి లింగాజీ, గాదె మహేందర్ రెడ్డి, ఎండి. బాషుమియా, సునీల్ రెడ్డి, గంగిడి నర్సింహా రెడ్డి, గాదె రమేష్, మల్కపురం లక్ష్మయ్య, తోటకూరి రమేష్, యాద రాములు, ఇబ్రహీం పాష, గాజులపాటి మహేందర్, షబ్బీర్ మియా, కడారి రవి, పోకల శ్రీనివాస్, యామంకి మనోహర్, ఎండి.హయత్ ఆలీ, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు గారు



ములుగు జిల్లా/ ఏటూర్ నాగారం/ నవంబర్ 22 (అక్షరం న్యూస్)

ఈరోజు ఏటూరునాగారం మండలోని దొడ్ల కొత్తూరు గ్రామ నికి చెందిన అమిరిశేటి చెంద్రమ్మ, ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి యొక్క కుమారుడు అమెరిశేటి రాజు కుమార్ కు మరియు కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పి,బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి,ములుగు జిల్లా సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ గారు బిఆర్ఎస్ పార్టీ ఏటూరునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి కాకులమర్రి ప్రదీప్ రావు, కుమ్మరి చంద్రబాబు గండేపల్లి నర్సయ్య వావిలాల రాంబాబు, కన్నెబోయిన రాజు కాళ్ల రామకృష్ణ,తులసి రామ్ శంకర్ మందపల్లి సాగర్ రాజు నగేష్,కుమార్రాజు దుర్గరావు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాల అమలుపై కళాజాతా ద్వారా ప్రజలకు అవగాహన



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 22: ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకుని కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు శుక్రవారం మండలంలో ప్రజలకు కళాజాతా ద్వారా అవగాహన కల్పించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఖిలాషాపూర్, మేకలగట్టు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన తదితర ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాతా ద్వారా ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించడానికి నిర్వహించిన కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. కార్యక్రమంలో కళాకారులు జనగామ శంకర్, పినమల సాంబయ్య, గడిపే బాలయ్య. భావండ్లపల్లి చిరంజీవి, తిప్పర్తి శ్రీనివాసులు, ఎడవెల్లి విజయ, సంపత్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**ఐదు డిమాండ్లతో ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించిన ధర్మసమాజ్ పార్టీ**

**ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంద రమేష్**



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 22(అక్షరం న్యూస్):

ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, పేదలకు మెరుగైన విద్యా, వైద్యం అందించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంద రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం భీమదేవరపల్లి మండల తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు ప్రజలకు అందకుండా కార్పొరేటీకరణ శరవేగంగా జరుగుతుందన్నారు. పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రి నిర్మించి ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజల జీవితాల్లో ఆర్థిక, సామాజిక మార్పు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాడుగుల భరత్, మాడుగుల శ్రీకాంత్, జేరిపోతుల సాయి, మాడుగుల వాసు, పుల్ల హరీష్, మాడుగుల శంకర్, మాడుగుల తనుజ్, కండె శ్రావణ్, మాడుగుల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రం ఆవిష్కరణ

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 22(అక్షరం న్యూస్):

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్, తూముల సదానందం ఆధ్వర్యంలో నేడు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించనున్నట్లు భీమదేవరపల్లి మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజులు ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఈ నెల 26న భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమానికి దళిత బహుజన సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, అంబేద్కర్ వాదులు, రాజకీయ పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రైతుల పత్తిని కొనుగోలు చేయాలి..



రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఆందోళన ..

తెలంగాణ రైతు సంఘం జిల్లా

నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)

రైతులు తెచ్చిన పత్తిని, కొనుగోలు చేయాలని డిమాండ్

చేస్తూ.. రైతులు సీసీ కేంద్రానికి తీసుకువచ్చిన పత్తిని కొర్రీలు పెట్టకుండా, కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు, శుక్రవారం తల్లాడ లోని సీసీ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తెచ్చిన పత్తిని మాయిశ్చరైజింగ్ ఎక్కువగా ఉందని రిజెక్ట్ చేస్తున్నారని, ఆరోపించారు, తేమశాతం కొలిచే పరికరంలో లోపం ఉందని ఎక్కువ శాతం చూపిస్తుందని ఆరోపించారు, రైతులను ఇబ్బందులకు గురిచేసి దళారుల పత్తిని కొనుగోలు చేస్తూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారన్నారు, ఈనెల 12 నుండి సాఫ్ట్వేర్ పనిచేయడం లేదు అని గత రెండు రోజులుగా నాలుగు టి ఆర్ లు చేశారన్నారు, కొనుగోలు కేంద్రంలో టెక్నీషియన్ లేదు మేయర్ లేదు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులకు అందడం లేదన్నారు, గత్యంతరం లేని పరిస్థితిలో రైతులు దళారులకు విక్రయించి గిట్టుబాటు ధర లభించక, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అన్నారు, దళారులు సిబ్బంది లోపాయి కారిఒప్పందాలు చేసుకొని, రైతులను నిలువునా ముంచుతున్నారన్నారు, రైతుల పత్తిని కొనుగోలు చేయాలని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, మండల నాయకులు అయినాల రామలింగేశ్వర రావు, చల్లా నాగేశ్వరరావు, సత్తనపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి....



ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలి..

కార్పొరేట్ ప్రైవేట్ హాస్పటల్ ఫీజుల దోపిడీని అరికట్టాలి..

ఖమ్మం ప్రభుత్వ ప్రధాన హాస్పటల్లో

పి వై ఎల్ పి ఓ డబ్ల్యు బృందం సర్వే

ఖమ్మం/తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తలపెట్టింది. అందులో భాగంగా శుక్రవారం పి ఓ డబ్ల్యు-పి వై ఎల్ బృందం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్స్ లో సర్వే చేసి పేషెంట్స్ తో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.దీనిపై హాస్పిటల్ ఆర్ఎంవో డాక్టర్ రాంబాబు, నర్సింగ్ సూపర్ వైజర్ ఇందిర కి సమస్యలను వివరించారు. ఇవన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్,పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకినపల్లి లలిత ఆవుల మంగతాయి లు మాట్లాడుతూ...

ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు.

దీనిని ఆసరాగా చేసుకున్న హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని,డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియా పై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని ,ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారుఅలానే ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఖాళీగా ఉన్న డాక్టర్స్ నర్సులు ల్యాబ్ టెక్నీషియన్ ఇతర సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని అన్ని రకాల మందులు సదుపాయం అన్ని రకాల టెస్టులు స్కానింగ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే సౌకర్యం కల్పించాలని.జిల్లా ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి.ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సర్వేలో పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు టీ ఝాన్సీ జిల్లా సహాయ కార్యదర్శి శోభ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు మామిడాల వెంకటేష్, గోకినపల్లి సరోజిని, గొడ్డేటి అశోక్ పాల్గొన్నారు.

## చెరకు రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి..



చెరకు టన్ను ఐదు వేల రూపాయలు మద్దతు ధర ఇవ్వాలి ...

తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు

ఖమ్మం/ వైరా నవంబర్ 22 (అక్షరంన్యూస్)

వైరా:- కేంద్ర ప్రభుత్వం చెరకు మద్దతు ధర టన్ను ఐదు వేల రూపాయలు ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.శనివారం ముట్టాపురం లో చెరకు రైతుల రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుంది అని సదస్సు జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం వైరా మండలం లో విస్తృత ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ చెరకు రైతుల సంఘం జాతీయ అధ్యక్షులు రవీంద్రన్ , తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ పాల్గొంటారు అని చెరకు రైతులు పాల్గొన్ని జయప్రదం చేయాలని కోరారు, తెలంగాణ రాష్ట్రం లో రోజు రోజుకు చెరకు సాగు తగ్గి పోతుంది అని రాష్ట్ర అవసరాలకు సరిపడా కూడా చెరకు దిగుబడి లేదు అని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం చెరకు సాగు దారులకు సబ్సిడీలు, రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలని కోరారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలం గా చెరకు రైతులు పంట గిట్టుబాటు లేక చెరకు సాగు బంద్ చేశారు అని అన్నారు.చెరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పై చర్చ చేసి పరిష్కారం కోసం ఉద్యమం నిర్వహించడం జరుగుతుంది అని చెరకు రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లెంపాటి రామారావు, బాణాల శ్రీనివాసరావు, చెరకు రైతులు, కామినేని రవి, పల్లె బోయిన కృష్ణ, నర్వనేని యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలోఅంతరాయం

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 22/అక్షరంన్యూస్: రోడ్డు వెడల్పు పనుల్లో భా గంగా నేడు ఉదయం 10 గంటలనుండి 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరా యం ఏర్పడుతుందని ఏ ఈ వెంకటస్వామి తెలిపారుఎల్లారెడ్డి టౌన్ పెద్దారెడ్డి మత్తమ ల్ పరిధిలోని 33/11 కె.వి గల గ్రామాలలో విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు గృహ గృహేతర విద్యుత్ విని యోగదారులు సహకరించాలని కోరారు

## రాగి జావ తో పౌష్టికాహారం పొందవచ్చు ...



ప్రిన్సిపల్ శ్రీమతి ఎల్ నవీన జ్యోతి

ఖమ్మం/వైరా నవంబర్ 22 (అక్షరంన్యూస్)విద్యార్థినిలకు రాగిజావతో పౌష్టికాహారం లభిస్తుందని, స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్ నవీన జ్యోతి తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు ఉచిత రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్ నవీన జ్యోతి తెలిపారు. ఈ మధ్యకాలంలో కళాశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం పరీక్షలలో విద్యార్థినిలకు హిమోగ్లోబిన్ తగ్గడంతో రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిసిందని ,ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది విరాళాలతో ఈరోజు నుంచి కళాశాల బాలికలకు ప్రతిరోజు రాగిజావ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సౌకర్యాన్ని కళాశాల బాలికలు ఉపయోగించుకోవాలని తెలుపుతూ ,విద్యార్థినుల ఆరోగ్యం దృష్ట్యా ఇళ్లల్లో కూడా పౌష్టికారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సుభాష్ రెడ్డికి షోకాజ్ నోటీస్ జారీ

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 22/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రె డ్డికి కాంగ్రెస్ హై కమాండ్ షాక్ ఇచ్చింది ఆ యనకు పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ చి న్నారెడ్డి టీపీసీసీ ఆదేశాల మేరకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు ప్రభుత్వానికి ప్రభుత్వ పథకాలకుపార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న ట్లు నోటీసులో పేర్కొన్నారు ఎమ్మెల్యే పై త ప్పుడుఆరోపణలు చేస్తూగ్రూప్ రాజకీయా లకు తెరలేపడంతో పాటు ఆరుగ్యారెంటీల పై తప్పుడు ప్రచారం చేస్తున్నందుకు షోకా జ్ జారీ చేసినట్లు వారం రోజుల్లో సమాధా నం చెప్పాలని నోటీసులో పేర్కొన్నారు

## నేడు భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రం ఆవిష్కరణ

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 22(అక్షరం న్యూస్):

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్, తూముల సదానందం ఆధ్వర్యంలో నేడు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించనున్నట్లు భీమదేవరపల్లి మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి దళిత బహుజన సంఘాల నాయ కులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, అంబేద్కర్ వాదులు, రాజకీయ పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రఘునాథపల్లిలో సమగ్ర సర్వే వివరాల ఆన్లైన్ నమోదు కార్యక్రమం ప్రారంభం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబర్ 22: మండలంలోని 36 గ్రామ పంచాయతీల పరిధిలో సమగ్ర సర్వేకు సంబంధించిన వివరాలను ఇప్పటి వరకు సేకరించిన సుమారు రెండు వేల కుటుంబాల దరఖాస్తులను డాటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని సెంట్ ఆల్ఫాన్ స్కూల్లో సమగ్ర సర్వే క్లస్టర్ అధికారులు తహసీల్దార్ మోహ్సిన్ ముజ్రబ,ఎం పీడీవో శ్రీనివాసులు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో క్లస్టర్ అదికారులు ఎంపివో వెంకటేశ్వర్లు, ఎంఇవో రఘునందన్ రెడ్డితో పాటు 30 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఎంపీ శ్రీమతి రేణుకా చౌదరి ని మర్యాద పూర్వకంగా కలిసిన టిపిసిసి కార్యదర్శి కట్ల.రంగారావు...



ఖమ్మం/ వైరా నవంబర్ 22 (అక్షరంన్యూస్)

కేంద్ర మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి ని ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా సూర్యాపేట సెవెన్ హొటల్ నందు కలిసిన టిపిసిసి కార్యదర్శి కట్ల.రంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, రేచర్ల నాగేశ్వరరావు. వారిలో ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన.. జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను



ఖమ్మం/ వైరా నవంబర్ 22 ( అక్షరంన్యూస్)

పెద్ద మునగాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని రెండు లక్షలు రూపాయల రుణమాఫీని చేసినటువంటి ఘనత ముఖ్యమంత్రి దేనని సన్నరకం వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం చాలా సంతోషకరమని ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం కే సాధ్యమవుతుందని కొత్త సంవత్సరంలోనే మహిళలకు 2500 ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతుందని మాటలు గారడీ చేసే బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని త్వరలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు రాబోతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మా డైరెక్టర్ సోల శ్రీను, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కంచు బీరయ్యా, దేవాలయ కమిటీ చైర్మన్ దాసరి వీరబాబు సొసైటీ డైరెక్టర్ కృష్ణ, కొనకంచి రాదయ్య, రాజరాపు లాలయ్య, పఠాన్, జున్ను, వీరన్న, భాస్కర్, తలారి కృష్ణ, పిచెయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవభారతి మండల సమాఖ్యకు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు ప్రధానం

జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ )నవంబరు 22: ఆంధ్రప్రదేశ్ మహిళాభివృద్ధి సొసైటీ 2024 సంవత్సరానికి ప్రకటించిన జాతీయ స్థాయిలో సౌత్ జోన్ అవార్డుతో పాటు మొదటి బహుమతిని హైదరాబాద్ లో ని యూసఫ్ గూడ లో శుక్రవారం జరిగిన కార్య క్రమంలో ఎస్బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ నవభారతి మండల సమాఖ్య సభ్యులకు అందజేశారు. మొదటి బ హుమతిగా రూ.40 వేల నగదుతో పాటు షీల్డు, ప్రశంశా పత్రంను నవహారతి మండల సమాఖ్య సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎపిఎంపిఎస్ ఉపాధ్యక్షురాలు మహపరాలి. సెర్ప్ ఎండి అండ్ సిఇవో పాల్ థామస్, సిఎస్.రెడ్డి, ఎపిఎం సారయ్య, రీనావతి, సంపత్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## ప్రకృతిని ఆరాధించడమే వనభోజనాల ఉద్దేశం...



యాదవ బంధుమిత్రుల వనభోజనాల కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)

ఈనెల 24వ తారీఖు ఆదివారం, యాదవ కురుమ బంధుమిత్రుల వన సమారాధన కార్యక్రమం చెరుకూరి మామిడి తోట ఖమ్మంలో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య కురుమ మరియు జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి అఖిలభారత యాదవ్ మహాసభ నాయకులు పాల్గొంటారని, కావున

ఈ కార్యక్రమం లో ప్రతి కురుమ యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ముదిగొండ మండలంలో, తిరుమలాయపాలెం మండలంలో ప్రచా జాత నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పట్టణాలలో గ్రామాలలో నివసించే ప్రతి వ్యక్తి ఆధునిక నాగరికతకు అలవాటు పడి ప్రకృతిని ఆస్వాదించడం కరువైంది. అలాంటి ప్రకృతిని ఆరాధించడమే ఈ వనభోజనాల ప్రధాన ఉద్దేశమని, తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరూ సహపంక్తి భోజనాలు చేసి,

ఒకరి క్షేమ సమాచారాలు మరొకరు అడిగి తెలుసుకుని బంధుత్వాన్ని పెంచుకొనడం జరుగుతుందని, గతంలో వనభోజనాల సందర్భంగా జరిపే యజ్ఞ యాగాదులు హెూమాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పచ్చగా ఉండేవని, ఆ సాంప్రదాయాన్ని మన యాదవు లే ప్రారంభించడం అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదిల సతీషు వాక దాని కోటేశ్వరరావు, తెల్లబోయిన రమణ, తోడేటి లింగరాజు కాసు మల్లేష్,దుప్పటి రవి కురుమ,వాకధాని కన్నయ్య,కొట్టే శ్రీనివాసరావు పోతురాజు పురుషోత్తం, బట్టు బసవయ్య చిలకల రామకృష్ణ ధనియాకుల సాయి, మేగడ శ్రీనివాసరావు తండ్రి పేరు కోటయ్య మీగడ నాగరాజు వట్టి నాగేశ్వరరావు, రాగం కోటేశ్వరరావు, కనక బండి శ్రీనివాసరావు, పుచ్చకాయల రామకృష్ణ పుచ్చకాయల అప్పారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చవద్దు..



వరి కొయ్యలు కాల్చకుండా కలియ దున్నాలి..

వైరా మండల వ్యవసాయ శాఖ అధికారి మజుఖన్

ఖమ్మం/ వైరా నవంబర్ 22 (అక్షరంన్యూస్)

వరి కోతలు కోసిన అనంతరం వరి కొయ్యలు కాల్చకుండా కలియదున్నాలని వైరా మండల వ్యవసాయ శాఖ అధికారి మజుఖన్ రైతులకు అవగాహన కల్పించారు. వైరా మండల పరిధిలోని అష్టగుర్తి గ్రామం నందు కాల్చడం వల్ల వచ్చే సమస్యలు . వరి దుబ్బు కాల్చడం వల్ల భూమిలో ఉండే కార్బన్ శాతం తగ్గి భూమి సారవంతం కోల్పోతుంది. అదేవిధంగా సేంద్రియ కర్బనా శాతం సే తగ్గిపోతుంది దీనివల్ల భూమి సారవంతం కోల్పోయి నేల గుల్ల భారుతుంది. వరి దుబ్బులను భూమిలోనే కలియదున్ని నేల సారవంతం పెరుగుతుంది. దుబ్బులు కొల్లడం కొరకు సింగల్ సూపర్ ఫోస్పట్ ఫాస్ట్ వాడవల్సిందిగా సూపర్ఫాస్ట్ వాడి ఆ దుబ్బులను కలదు ఉండవలసిందిగా మండల వ్యవసాయ అధికారి మజుఖాన్ , వ్యవసాయ విస్తరణ అధికారి వాసంతి అష్టగుర్తి గ్రామ రైతులకు వివరించారు.

## ఆచిన్నారి పురంధ్రి వైష్ణవిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామానికి చెందిన గోన ఉపేందర్ రావు - అనూష దంపతుల కుమార్తె చిరంజీవి గోన పురంద్రి వైష్ణవి అన్నప్రాసన వేడుక మా స్వగృహం నందు ఉప్పలమ్మ తల్లి సన్నిధానంలో శుక్రవారం జరిగింది..ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భవిష్యత్తులో ఉన్నతమైన విద్యనభ్యసించి ఉన్నతమైన స్థితిలో జీవించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,ఆ పార్టీ బీసీ నాయకులు శ్రీనివాసరావు,స్థానిక నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు..

## గోపాలపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన...సొసైటీ చైర్మన్ వీర మోహన్ రెడ్డి..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని గోపాలపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తల్లాడ సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు కెవి, గ్రామ మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, తెదేపా మండల అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావు, కొమ్మినేని శ్రీను, నున్న చిన్న తిరుమలరావు, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు, గోపాలపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ చల్లగుండ్ల కృష్ణ, మారెళ్ళ దేవేందర్, కోసూరు వెంకటేశ్వరరావు, పులి వెంకట నరసయ్య, తంబళ్ళ మొహిద్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపును ప్రారంభించిన గ్రంధాల చైర్మన్ మారుజోడు రాంబాబు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్ 22: మండల కేంద్రంలో కిలా షాపూర్ రోడ్డులో శ్రీ మంజునాథ మెడికల్ జనరల్ స్టోర్స్ ను జనగామ జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు శుక్రవారం ప్రారంభించారు,ఈ సందర్భంగా మెడికల్ షాప్ యజమాని ధనంజయ దంపతులను సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు తాటికొండ వెంకటేష్ యాదవ్, చెంచు రమేష్, ఆరూరి శ్రీను, రేసు కుమార్, మాజీ సర్పంచులు గుడి రాంరెడ్డి, బాల్న శీను, చుక్క కిషన్, యువజన నాయకులు లోని శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ వైద్యులు వేము గంగరాజు సేవలు అభినందనీయం ..



-సత్తుపల్లి ఆర్ టీ సీ మహిళా డియం రాజ్యలక్ష్మి

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 22( అక్షరంన్యూస్)

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో దివ్యాంగులందరికీ ఉచితంగా బస్సు పాసులను ప్రతి సంవత్సరం అందజేస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు గంగరాజు సేవలు అభినందనీయమని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైద్యులు గంగరాజు మాతృమూర్తులు అయినటువంటి మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ ఇస్సాకుల ఆధ్వర్యంలో వేము గంగ రాజు ఆర్థిక సహాయంతో అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా ఆర్టీసీ బస్ పాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులుగా ఒక వైపున ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతీ రోగికి తన వంతు ప్రాణం పోస్తూ, మరో వైపు తన సొంత గ్రామంలో ప్రజలకు సేవలందిందంలో మంచి ముద్ర వేసుకున్న మన అందరి వారు అయినటు వంటి వేము గంగరాజు .ఇటువంటి వైదులు ప్రస్తుతం మన అందరి హృదయాల్లో నిలిచిన మహ నీయులు ఆయనే మన ఆత్మీయులు మన కుటుంబంలో పెద్ద కుమారులు గంగరాజు అని ముమ్మాటికీ చెప్పక తప్పదు.అర్హులైన దివ్యాంగులందరూ బస్సు పాసులతో పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించ వచ్చునని ఆమె అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో అర్హులైన దివ్యాంగులందరికీ తన సొంత ఖర్చులతో బస్ పాసులను అందజేస్తున్న డాక్టర్ వేము గంగరాజు ని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. పెద్ద కోరుకొండ గ్రామంలో అర్హులైన దివ్యాంగులు అందరూ గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి ఆర్టీసీ వారు అందించే 50% రాయితీతో కూడిన బస్సు పాసులను ఉచితంగా తీసుకుని వెళ్లారు. దివ్యాంగుల అందరికీ ఈ సందర్భంగా దాత అయిన వేము గంగరాజు కి వారి తల్లిదండ్రులు మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ ఇస్సాకు లకు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేము రత్తమ్మ ఇస్సాకులు కుటుంబం లో ఉన్న ప్రతీ ఒక్కరికీ పేరు పేరున గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంచి సాంసన్, దివ్యాంగుల గ్రామ అధ్యక్షులు వేమిరెడ్డి జానారెడ్డి, వడ్రానపు హరికృష్ణ, బెజవాడ నరసింహ, వేము మరియదాసు, బెజవాడ అలివేలు , గ్రామ ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఐటిలో జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 22 /అక్షరం న్యూస్ : గండిపేట్ మండల పరిధిలోని మహాత్మాగాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎమ్‌జిఐటి) లో ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం ఆవిష్కరణలకు గొప్ప వేదికగా నిలిచింది. వివిధ విభాగాలు, వారి ప్రత్యేక టెక్నికల్ ఫెస్ట్‌ను నిర్వహించాయి. ఈ సింపోసియంను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. చంద్రమోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. సుధాకర్ రెడ్డిలు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మైక్రో కాస్మ్ 2.0, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, యుక్తి, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, క్యూబ్‌ఇట్, కంప్యూటర్ సైన్స్ అండ్ మీనింగ్, కాగ్నివర్జ్ కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్, టెక్‌కృతి, కంప్యూటర్ సైన్స్, డిజైన్, నెక్స్యూరా, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, పోటెన్షియా, మెకాట్రానిక్స్, టెక్నివేషన్, మెటలర్జికల్, మెటీరియల్స్ ఇంజినీరింగ్, మెటాలాన్, మెకానికల్ ఇంజినీరింగ్, ఇగ్నిటో, సివిల్ ఇంజినీరింగ్, సిన్ర్సా వంటి విషయాలపై చర్చించినట్లు వివరించారు. ఈ వేడుకలో విద్యార్థులలో సాంకేతికతను ప్రోత్సహించడానికి, వినోదాన్ని అందించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ విభాగాలు నిర్వహించిన సాంకేతిక కార్యక్రమాలు ప్రాజెక్ట్ ఎక్స్పో, పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, ఆటో క్విజ్, సర్క్యూట్ రిలే, ఫైండ్ ది ఫాల్ట్, ఫాస్టెస్ట్ టు ఫినిష్, కోడ్ డిగ్, రోబోటిక్ వర్క్‌షాపు, క్విజ్, మెటా క్రాస్ వర్డ్, ఎగ్జిబిషన్, నాన్-టెక్నికల్ ఈవెంట్స్, ట్రెజర్ హంట్, ఐపీఎల్ యాక్షన్, థగ్ ఆఫ్ వార్, ఇమేజ్ ప్రాంప్టింగ్, మీమ్, కన్వర్స్ పెయింటింగ్ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా ఫుడ్ స్టాళ్లతో పాటు స్టార్టప్ స్టాళ్లు కూడా ఏర్పాటు చేయడం విశేషం. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో వివిధ ఈవెంట్లలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను మరియు గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

## జీవో 60 ను అమలు చేయాలి



- రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డిని కోరిన వనంపల్లి జైపాల్‌రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 22 /అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని గత ప్రభుత్వం జీఓ 60 ను విడుదల చేసి అమలు చేయకపోవడం బాధకరమని ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వనంపల్లి జైపాల్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం జీవో 60 ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ లో పని చేస్తున్న జలమండలి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం 2021 లో జీవో 60 ను విడుదల చేశారని, అమలు చేయడం లేదని అన్నారు.వాటర్ సప్లై (పంప్ ఆపరేటర్స్), సూపర్ వైజర్‌లకు రూ.19,500 లు, కంప్యూటర్ ఆఫరేటర్‌లకు రూ..22,750 లు కనీస వేతనాలు అమలు చేయాల్సి ఉందని, ఇప్పటివరకు కార్మికులకు ఇస్తున్న కనీస వేతనాలు కార్మికులకు సరిపోవడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో జీవించాలంటే కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురై అప్పుల పాలు అవుతున్నారని వివరించారు. అనంతరం ప్రణాళిక సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ.. సమస్యలపై చర్చించడం జరుగుతుందని, అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రీనివాసరెడ్డి, రాజు, బసవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

- వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వాలని కోరిన నార్సింగి పోలీసులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 22 /అక్షరం న్యూస్ : సుమారు అరవై సంవత్సరాల వయస్సు గల ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 50 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల ఓ భిక్షాటన చేసే వ్యక్తి మృతదేహం కోకాపేట్ లెజెండ్ కిమ్స్ విల్లా నెంబర్ 192 వెనకాల గల డ్రైనేజీ కెనాల్ లో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వ్యక్తి మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాలు ఎవరికైనా తెలిస్తే నార్సింగి పోలీసులకు గాని, ఫోన్ నెంబర్ 9491039034 ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు.

## పకడ్బందీగా సమగ్ర ఇంటింటి సర్వేకు డేటా ఎంట్రీ



- కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 22 /అక్షరం న్యూస్ : సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలు వివరాలను తెలిపే క్రమంలో ఎన్యుమరేటర్లు ఎలాంటి తప్పులు దొర్లకుండా నమోదు చేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర సూచించారు. కార్పోరేషన్ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా విద్య జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో రెండు షిఫ్టులలో పని చేయడానికి వీలుగా 84 కంప్యూటర్లు, 168 మంది ఆపరేటర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. ఈ మేరకు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వివరాల నమోదులో జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పి.రాజేందర్ రెడ్డి, టీవోటీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు , గంగులతో కలిసి టీఆర్ఆర్ ఆస్పత్రి సందర్శన..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్ తదితర ప్రముఖులతో కలిసి ఖమ్మం నగరంలోని

వైరా రోడ్డులో ఇటీవల ప్రారంభమైన టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ను శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిని నెలకొల్పిన డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్, తోట రమేష్,వారి తల్లిదండ్రులు రామారావు,గోవిందమ్మలకు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ లక్ష్మణ్ కుమార్ అతిథులు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు.

## రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన దివెల కృష్ణయ్య



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)

ఖమ్మం పర్యటనకు విచ్చేయుచున్న మాజీ కేంద్ర మంత్రి రాజ్యసభ సభ్యురాలు ఫైర్ బ్రాండ్ శ్రీమతి రేణుక చౌదరి కి సూర్యాపేట 7 హెూటల్ దగ్గర శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికిన వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దీవెల కృష్ణయ్య

## ఎస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం..






ఖమ్మం /తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)

ఎన్.సి.సి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఖమ్మం పట్టణంలోని స్థానిక ఎన్ సిసి 11 తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్ సిసి డే పురస్కరించుకొని రక్తదాన పై అవగాహన ర్యాలీ పట్టణంలో నిర్వహించారు. ఆ తర్వాత పట్టణంలోని ఎస్ ర్ మరియు బి జివిన్ఆర్ ప్రభుత్వ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమము స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు మరియు డిఎంహెచ్ఓ వారి సిబ్బంది సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎండి జకీరుల్లా మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ఆరోగ్యవంతులైన స్త్రీ పురుషులు ఎవరైనా రక్తదానం చేయవచ్చని పేర్కొన్నారు. ఎన్ సిసి 11 తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నాల్ ఎస్ కె భద్ర స్వయంగా రక్తదానము చేస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేస్తూ ఇంకొకరి ప్రాణాన్ని కాపాడాలని పేర్కొన్నారు అదేవిదంగా ఎన్ సిసి క్యాండిడేట్స్ ఎప్పుడు సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ కళాశాలల ఎన్ సిసి క్యాడేట్స్ అధ్యాపకులు, విద్యార్థులు ఎన్ సిసి ఆఫీసర్స్ మొత్తము 60 మంది రక్తదానం చేయడం జరిగింది అని కళాశాల ఎన్ సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ కే. ఓంకార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవ్, జె సి ఓ రాజారాం మరియు కళాశాల అధ్యాపకులు డాక్టర్ బానోతు రెడ్డి, కె ఎల్ ఎన్ శాస్త్రి, డాక్టర్ రమా సత్యవతి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ కవిత, ఇంద్రాణి, శ్రీనివాస్,,డా సునీత డా పూర్ణ చందర్, డా సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి... ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 22 /అక్షరం న్యూస్ : అయ్యప్ప కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ ఎల్ ఐసీ కాలనీ ప్రేమ్ దాస్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప 18 వ మహాపడి పూజలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర మాసంలో అయ్యప్ప మాల ద్వారా చేపట్టి నిష్ఠ నియమాలతో 41 రోజులు మాల ధరించి స్వామివారిని లోక కళ్యాణార్థం భక్తులు వేడుకుంటారని, స్వామివారి దీవెనలు ప్రజలపై ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి ఆశీస్సులు పొందారు. ఈ పూజలో మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, శ్వేతా రవికాంత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కుమార్, శ్రీరాములు, జితేందర్, కిరణ్, శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 24న మధిరలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణ ....

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

జయ జయహే ప్రజా పాలన పేరుతో అలేఖ్య కళా బృందంచే ప్రత్యేక కార్యక్రమం..

మధిర మండలం దెందుకూరు గ్రామంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో ఏర్పాట్లు..

ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)

మధిర ప్రాంతంలో నవంబర్ 24న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 24న రాష్ట్రం నుంచి జయ జయహే ప్రజా పాలన అనే కళా బృందం అలేఖ్య సారథ్యంలో మధిర ప్రాంతానికి విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు.



ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 24న మధిర మండలం దెందుకూరు గ్రామంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు సాయంత్రం 6.00 గంటల నుండి ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మరో డిఫరెంట్ కథతో విశ్వక్‌సేన్

### మెకానిక్ రాకీతో మెప్పించే యత్నం

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ కెరీర్ బిగినింగ్ నుంచి కాస్త విభిన్నమైన కథలే ఎంచుకుంటున్నాడు. జయాపజయాలతో పని లేకుండా తనవంతుగా ఏదో ఒక కొత్త ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. జనాల నోటిలో తన సినిమా ఉండేలా ప్రమోషన్స్ కూడా ప్లాన్ చేసుకుంటాడు. ఇటీవల ఆయన నుంచి వచ్చిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' నిరుత్సాహ పరిచింది. ఈసారి ఎలాగైనా హిట్టు కొట్టాలనే తపనతో చేసిన చిత్రం 'మెకానిక్ రాకీ'. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం కూడా కొంత డిఫరెంట్‌గా ఉందని టాక్. రాకీ అంతంత మాత్రంగా చదివే ఓ కుర్రాడు. తండ్రి రామకృష్ణ(నరేష్)కు ఓ మెకానిక్ గ్యారేజీ కమ్ డ్రైవింగ్ స్కూల్ ఉంటుంది. చదువు మీద శ్రద్ధలేకపోవడంతో రాకీ కూడా తండ్రి నడిపే షెడ్ పని చేయాల్సి వస్తుంది. తను నడిపే డ్రైవింగ్ స్కూల్‌కి రాకీ స్నేహితుడు శేఖర్ చెల్లి ప్రియా (మీనాక్షి చౌదరి) మాయ (శ్రద్దా శ్రీనాథ్) డ్రైవింగ్ నేర్చుకోవడానికి వస్తారు. రాకీ షెడ్డు ఉన్న స్థలంపై రంకి రెడ్డి (సునీల్) కన్ను పడుతుంది. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ఆ స్థలం కాజేయాలనుకొంటాడు. దాన్ని అడ్డుకోవాలంటే రాకీకి రూ.50 లక్షలు కావాలి. మరి ఆ రూ.50 లక్షలు ఎలా సంపాదించాడు? రాకీ స్నేహితుడు శేఖర్ ఎందుకు చనిపోయాడు? ఇన్సూరెన్స్ పేరుతో జరిగిన స్కామ్‌లో మాయ (శ్రద్దా శ్రీనాథ్) పాత్ర ఏంటి? అన్నది తెరపైనే చూడాలి. ఇక ఆత్మహత్యతో సినిమా ప్రారంభమవుతుంది. చనిపోయింది ఎవరు.. ఏంటి అనేది చెప్పకుండా కాసేపు అంతా సీరియస్‌గా నడుస్తోంది. ఆ తదుపరి హీరో రాకీ కథలోకి ఫన్నీగా తీసుకెళ్లాడు దర్శకుడు. మొదటిభాగం అంతా రాకీ కాలేజ్, ప్రియాతో ప్రేమ, తండ్రితో తిట్లు.. గ్యారేజ్ గొడవ, దానిని కాపాడుకోవడానికి పడే పాట్లతో ఫస్టాఫ్ ముగుస్తుంది. అంతకు మించి ప్రథమార్ధంలో ఆసక్తికర అంశాలు లేదు. హీరోయిన్ మీనాక్షి చౌదరిని పిసినారిగా చూపించడం కాస్త ఫన్ క్రియేట్ చేసింది. దొంగ బ్యాగ్ కొట్టేసే సీన్



నవ్వులు పూయిస్తుంది. సెకండాఫ్ ప్రారంభంలో అసలు కథ మొదలవుతుంది. ఫస్టాఫ్ అంతా ఫన్ రైడ్‌తో లవ్‌స్టోరీలాగా నడిచిన కథ ఒక్కసారి టర్న్ అవుతుంది. లవ్ జానర్ అనుకున్న కథ క్రైమ్ జానర్‌లో సాగే థ్రిల్లర్‌గా మారిపోతుంది. మొదటి ట్విస్ట్‌తో కథ ఏంటి అనేది అర్థమవుతుంది. సెకండ్ ట్విస్ట్ ప్రేక్షకుడి ఊహకు అందనిదే. ఆ విషయంలో పాత్రల్ని ట్విస్ట్‌లకు అనువుగా వాడుకోవడం బాగుంది. ఫస్టాఫ్ సాగదీతగా సాగడంతో ద్వితీయార్థమే సినిమాకు బలంగా నిలిచింది. మధ్య తరగతి ఆశ, అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు చేసే మోసాలను ఇందులో చూపించారు. ఇన్సూరెన్స్ పేరుతో జరుగుతున్న సైబర్ క్రైం, ఆ మోసగాళ్ల ప్లాన్స్ ఎలా ఉంటాయనేది.. దానిలో ఎత్తులు, పైఎత్తులను బాగా డీల్ చేశారు. కొన్ని సన్నివేశాల్లో ఇలా కూడా జరుగుతుందా అనిపిస్తుంది. అయితే అక్కడక్కడ సహజత్వం లోపించింది.

నటీనటుల పనితీరుకొస్తే.. విశ్వక్ ఎనర్జీ ఎనర్జీని దర్శకుడు బాగా వాడుకున్నాడు. సినిమా మొత్తం అతని చుట్టూ తిరుగుతుంది. తనదైన మాస్ స్టైల్‌ని చూపించాడు. మాస్ డైలాగులు తనదైన స్టైల్‌లో చెప్పి మెప్పించాడు. మీనాక్షి చౌదరి పద్దతి గల పాత్రలో మెప్పించింది. ఆ పాత్రలతో పాటు శ్రద్దా శ్రీనాథ్ చేసిన పాత్ర కూడా సినిమాకు కీలకం. గ్లామర్‌కు పరిమితం కాకుండా ఇద్దరి పాత్రలకు పాధాన్యం కల్పించారు. నరేష్ తన పాత్ర మేరకు నటించారు. వైవా హర్ష కొన్ని చోట్ల నవ్వించాడు. హర్షవర్ధన్ పాత్ర ఫర్వాలేదు. సునీల్‌ని మొదట్లో పెద్ద డాన్‌లా చూపించి పిల్లిని చేసేశారు. ఇక దర్శకుడు రవితేజకు ఇది తొలి సినిమా.

రాసుకున్న కథ, తను చెప్పాలనుకున్నది కరెక్ట్‌గానే ఉన్నా.. అక్కడక్కడా తడబాటు కనిపించింది. తను పూర్తి సెకెండాఫ్ ట్విస్ట్‌ల మీదే ఆధారపడినట్లు అనిపించింది. ఫస్టాఫ్‌కు ఇంకాస్త వర్క్‌వుట్ చేసి ఎమోషన్స్ జోడించి ఉంటే బావుండేది. సెకండాఫ్‌ని డీల్ చేసిన పద్ధతి బాగుంది. పూర్తిగా ట్విస్టుల్ని నమ్ముకొన్న కథ కావడంతో ఆ ట్విస్ట్‌ల కోసం ఫస్టాఫ్ ఓపికగా చూడాలి.

## 150 పరుగులకే కుప్పకూలిన భారత్

### తొలిరోజు ఇన్నింగ్స్ లో 83 పరుగుల ఆధిక్యంలో భారత్

టీమిండియా కెప్టెన్, ఏస్ బౌలర్ బుమ్రా రెచ్చిపోవడంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. స్వదేశంలో ఆడుతున్నప్పటికీ క్రీజ్ లో ఉండడానికే తిప్పలు పడ్డారు. అలెక్స్ క్యారీ (19లి) చేసిన పరుగులే టాప్ స్కోర్ అంటే.. ఆ జట్టు బ్యాటింగ్ ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చు. బుమ్రా ప్రారంభించి నిప్పులు జరిగే విధంగా బంతులు వేయడంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు ఏ దశలోనూ కోలుకోలేదు. ఉస్మాన్ ఖవాజా (8), మెక్ స్వీని(10), స్టీవెన్ స్మిత్ (0), పాట్ కమిన్స్(3) వంటి ఆటగాళ్లు బుమ్రా దెబ్బకు పెవిలియన్ చేరుకున్నారు. మరో బౌలర్ మహమ్మద్ సిరాజ్ కూడా నిప్పులు చెరిగాడు. లబూసాగ్నే(2), మిచెల్ మార్ష్(6) వంటి ఆటగాళ్లను అవుట్ చేసి.. సత్తా చాటాడు. కొంతకాలంగా సరైన విధంగా బౌలింగ్ చేయలేకపోతున్న సిరాజ్.. ఈ మ్యాచ్లో మాత్రం అదరగొట్టాడు. యువ బౌలర్ హర్షిత్ రాణా తన ఆరంగేట్ర మ్యాచ్ లోనే అదరగొట్టాడు. ప్రమాదకరమైన ఆటగాడు హెడ్ (11) ను క్లీన్ బౌల్డ్ చేసి సంచలనం సృష్టించాడు. హెడ్ అవుట్ కావడంతో భారత జట్టులో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇక తొలి రోజు ఆట నేపథ్యంలో భారత్ ఆస్ట్రేలియా పై 83 పరుగుల లీడ్ లో ఉంది. ఇక అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా ఆస్ట్రేలియా బౌలర్ల ముందు తలవంచింది. నితీష్ కుమార్ రెడ్డి (41), రిషబ్ పంత్ (37), కేఎల్ రాహుల్ (26) సత్తా చాటడంతో ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న యశస్వి జైస్వాల్ (0), విరాట్ కోహ్లీ (5), దేవదత్ పడిక్కల్(0) పూర్తిగా నిరాశపరిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో హేజిల్ వుడ్ నాలుగు వికెట్లు సొంతం చేసుకున్నాడు.. స్టార్క్, కమిన్స్, మార్ష్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. మైదానంపై తేమ ఉండడంతో.. దానిని ఆస్ట్రేలియా బౌలర్లు సద్వినియోగం చేసుకున్నారు. అద్భుతమైన బంతులు సంధిస్తూ భారత ఆటగాళ్లను విపరీతంగా ఇబ్బంది పెట్టారు. ఒకానొక సందర్భంలో భారత్ 100 పరుగులైనా చేయగలుగుతుందా? అనే సందేహం ఉన్న నేపథ్యంలో.. తెలుగు ఆటగాడు నితీష్ కుమార్ రెడ్డి సత్తా చాటాడు. హాఫ్ సెంచరీ చేయలేకపోయినప్పటికీ.. ఆస్ట్రేలియా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. అతడి ఎదురుదాడి వల్లే భారత్ 150 పరుగులైనా చేయగలిగింది. లేకుంటే 100 పరుగుల లోపే కుప్పకూలేది. అతడు ఆడిన ఇన్నింగ్సే భారత జట్టుకు ప్రధాన బలంగా మారింది. లేకపోతే పరిస్థితి మరింత అద్వానంగా ఉండేది. అదే జరిగితే టీమిండియా ఇబ్బంది పడాల్సి ఉండేది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609